

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 20 ఏప్రిల్ 2021 సంపుటి : 02 సంచిక : 280 పేజీలు : 4 వెల : రూ 3-00

## కోవిడ్ కేసులు పెరుగుతోంటే సీఎం చోద్యం చూస్తున్నారు: అచ్చెన్న

విశాఖపట్టణం,( ఏప్రిల్ 19) హేలాపురి న్యూస్ ప్రతినిధి:ఏపీలో కరోనా కేసులు పెరగడంపై అచ్చెన్నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. నేడు విశాఖలో ఆయన మీడియా తో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కరోనా విలయతాండవం చేస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. కోవిడ్ కేసులు పెరుగుతోంటే ముఖ్యమంత్రి చోద్యం చూస్తున్నారని విమర్శించారు. అదే వస్తుంది.. అదే పోతుంది అనే ధోరణిలో జగన్ ఉన్నారన్నారు. బెడ్లు లేవు, ఆక్సిజన్ లేదు,కనీసం సరిగా భోజనం కూడా పెట్టలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. వ్యాక్సిన్ కొరతపై టీడీపీ తరుపున ప్రధానికి, కేంద్రానికి లేఖ రాస్తామని అచ్చెన్నాయుడు వెల్లడించారు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం...

### 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు సెలవులు యథాతథంగానే పదో తరగతి, ఇంటర్ పరీక్షలు



( విభారె ప్రతినిధి) ఏపీ రాష్ట్రంలో కరోనా మహమ్మారి తీవ్ర స్థాయిలో విజృంభిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సెలవులను ప్రకటించింది. ఈ సెలవులను మంగళవారం నుంచి ఇస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్రంలో పరిస్థితులపై ఉన్నతాధికారులతో సమావేశం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రకటించారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలు ప్రస్తుతానికి యథాతథంగానే జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు నష్టపోకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. పాఠశాలల్లో ఇప్పటి వరకు కరోనా నిబంధనలు కచ్చితంగా పాటించామని మంత్రి తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలోనూ అన్ని జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఇక ఎలాంటి పరీక్షలు ఉండవని, ఈ ఏడాది విద్యాసంవత్సరం పూర్తయినట్లు మంత్రి సురేష్ స్పష్టం చేశారు.కాగా, ముఖ్యమంత్రి జగన్ నిర్వహించిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య, హోంశాఖ, విద్యాశాఖ మంత్రులతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కరోనా కట్టడిపై తీసుకునే చర్యలపై సమీక్షించారు. కోవిడ్ సెకండ్ వేవ్ నేపథ్యంలో ఇప్పటికే తెలంగాణలో స్కూళ్లు, కాలేజీలు మూసివేసిన విషయం తెలిసిందే. అయితే పదో తరగతి, ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు కూడా రద్దయ్యాయి. ఇంటర్ సెకండియర్ పరీక్షలు వాయిదా పడ్డాయి. మరికొన్ని రాష్ట్రాల్లో నైట్ కర్ఫ్యూ విధిస్తున్నారు. ఈ క్రమంలో ఏపీలోనూ స్కూళ్ల మూసివేత, పదో తరగతి, ఇంటర్ పరీక్షలపైనా కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా సీబీఎస్ఈ పదో తరగతి, ఇంటర్ పరీక్షలపై కీలక నిర్ణయం తీసుకుంది. పదవ తరగతి పరీక్షలను రద్దు చేసిన కేంద్రం.. 12వ తరగతి పరీక్షలను వాయిదా వేసింది. కరోనా వ్యాప్తిని బట్టి పరీక్షలపై నిర్ణయం తీసుకుంటామని తాజాగా ప్రకటించింది.కాగా, ఏపీ రాష్ట్రంలో కరోనా విపగవిప్పుతోంది. రోజురోజుకు పాజిటివ్ కేసులు తీవ్రతరం అవుతున్నాయి. ప్రతి రోజు వేలల్లో కేసులు నమోదు కావడంతో ఆందోళన నెలకొంది. దేశ వ్యాప్తంగా కరోనా కోరలు చాస్తుంది. ఇప్పటికే పలు రాష్ట్రాలు స్వయంగా లాక్ డౌన్ విధించుకుంటున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లో సైతం కరోనా పంజా విసురుతుంది. ఇక ఏపీలో నిన్న 35,922 పరీక్షలు నిర్వహించగా. 6,582 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. నిన్న కోవిడ్ వల్ల 22 మంది కరోనా బాధితులు ప్రాణాలు కోల్పోయారు.

### ఢిల్లీలో ఆరు రోజుల పాటు ....

# కఠిన లాక్‌డౌన్



న్యూఢిల్లీ దేశ రాజధాని ఢిల్లీలో లాక్‌డౌన్ ప్రకటించారు. ఆరు రోజుల పాటు కఠిన రీతిలో లాక్‌డౌన్ అమలు చేయనున్నట్లు ఆ రాష్ట్ర సీఎం కేజ్రీవాల్ వెల్లడించారు. ఇవాళ రాత్రి 10 గంటల నుంచి వచ్చే సోమవారం ఉదయం 5 గంటల వరకు లాక్‌డౌన్ అమలులో ఉంటుందన్నారు. ఢిల్లీలో కరోనా వైరస్ పాజిటివ్ కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. నిన్న ఒక్క రోజే ఆ నగరంలో 25 వేల కేసులు నమోదు అయ్యాయి. నగరంలో ఆరోగ్య వ్యవస్థ చాలా వత్తిడికి లోను అయ్యిందని, వ్యవస్థ కుప్పకూలకుండా ఉండేందుకు కఠిన చర్యలు తప్పవని సీఎం కేజ్రీవాల్ తెలిపారు. లాక్‌డౌన్ పొడిగించరాదు అని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇవాళ అర్ధరాత్రి నుంచి లాక్‌డౌన్ మొదలవుతుంది.ఢిల్లీలో నాలుగవ దశ కరోనా ఉధృతి నడుస్తోందని కేజ్రీ తెలిపారు. ఒకే రోజే 25వేల కేసులు నమోదు అయ్యాయని, ఢిల్లీ ఆరోగ్య వ్యవస్థపై వత్తిడి పెరిగిందని, ప్రస్తుతం వ్యవస్థ కుప్పకూలలేదు, కానీ వత్తిడి పెరిగిందన్నారు. నగరంలో పాజిటివిటీ రేటు, ఇన్‌ఫెక్షన్ రేటు పెరిగిందన్నారు. ఒకే రోజు 25వేల మంది రోగులు హాస్పిటల్‌కు వస్తే అప్పుడు అది సమస్య అవుతుందని, ఢిల్లీలో బెడ్స్ కొరత ఉన్నట్లు ఆయన చెప్పారు. అత్యవసర సేవలు, ఫుడ్ సర్వీసెస్, మెడికల్ సర్వీస్ కొనసాగుతాయన్నారు. పెండ్లిల్లు కేవలం 50 మందితో నిర్వహించుకోవాలన్నారు. ఆ వేడుకల కోసం ప్రత్యేక పాస్‌లు ఇస్తామన్నారు.

# ప్రధాని అధ్యక్షతన కీలక సమావేశం..



దిశ, వెబ్‌డెస్క్ : దేశంలో కరోనా సెకండ్ వేవ్ కరాళ నృత్యం చేస్తోంది. రోజువారీగా రెండు లక్షలకు పైగా కరోనా కేసులు నమోదవుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గతంలో పోలిస్తే సెకండ్ వేవ్‌లో రెట్టింపు సంఖ్యలో కేసులు నమోదవుతుండటంతో పాటు మరణాల సంఖ్య కూడా పెరుగుతోంది. కరోనా నియంత్రణకు కేంద్రం ఎన్ని చర్యలు చేపట్టినా వైరస్ వ్యాప్తి కంట్రోల్ కావడం లేదు. ఓ వైపు వ్యాక్సిన్ కొరత, మరోవైపు ఆక్సిజన్, బెడ్స్ కొరత రాష్ట్ర ప్రభుత్వాలను వేధిస్తోంది. ఇక శ్మశనాల్లో అయితే కొవిడ్ మృతులతో నిండిపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోడీ అధ్యక్షతన కీలక సమావేశం నిర్వహించనున్నారు. కరోనా నియంత్రణ చర్యలపై వివిధ మంత్రిత్వ శాఖలు, నీతి అయోగ్ ప్రతినిధులతో మోడీ భేటీ కానున్నారు. వ్యాక్సినేషన్ సామర్థ్యం పెంపు, పంపిణీ ప్రక్రియతో పాటు నైట్ కర్ఫ్యూ విధించవచ్చునని ఊహాగాహనాలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, లాక్‌డౌన్ పై సమాలోచనలు జరుగుతున్నట్లు కూడా పలువురు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు

# పూర్తి స్థాయి లాక్ డౌన్ దిశగా ముంబై ?




కరోనా కట్టడి కోసం ఆంక్షలు పెట్టినా సరిపోవడంలేదు. సెమీ లాక్‌డౌన్ విధించినా ఉపయోగంలేదు. దేశంలో మిగిలిన రాష్ట్రాల కరోనా కేసులు ఒక ఎత్తైతే.. మహారాష్ట్రది మరో ఎత్తు. 15 రోజుల పాటు కర్ఫ్యూ, 144 సెక్షన్ అమలు చేస్తున్నా కానీ మహారాష్ట్రలో కేసులు తగ్గకపోడంతో పూర్తి స్థాయి లాక్‌డౌన్ వైపు మహా సర్కార్ ఆలోచిస్తుంది.ఒక అత్యవసర సేవల మినహా అన్నిటిపైన ఆంక్షలు పెట్టాలని భావిస్తోంది. ముంబై అధికారులు ఇప్పటికే ఈ విధంగా ప్లాన్ రెడీ చేశారు. అటు ఔరంగాబాద్, సోలాపూర్‌లో వచ్చే 14 రోజుల పాటు కఠిన ఆంక్షలు అమలు చేయాలని అక్కడి అధికార యంత్రంగం డిసైండ్ అయింది.ఇప్పటికే ఆఫీసులు, వ్యాపార, వాణిజ్య సముదాయాలు మూసే ఉండగా.. పెట్రోల్ బంకులను కూడా ఈ లిస్ట్‌లో పెట్టాలని అధికారులు భావిస్తున్నారు. కేవలం రోజుకు 4గంటల పాటు మాత్రవే వాటికి అనుమతివ్వలని నిర్ణయించుకున్నారు.ఔరంగాబాద్, సోలాపూర్, ముంబైతో పాటు రత్నగిరిలోనూ ఈ తరహా ఆంక్షలు పెట్టనున్నారు అధికారులు. ఇప్పటికే ఈ నాలుగు ప్రాంతాల్లోని చాలా చోట్లు అనధికారికంగా ఈ ఆంక్షలు అమలవుతున్నాయి.ఒక విధంగా పూర్తిస్థాయి లాక్‌డౌన్ లాగానే అక్కడి ప్రస్తుత పరిస్థితి ఉంది. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకే ఆంక్షల నుంచి మినహాయింపు ఉన్న షాపులకు అనుమతిస్తున్నారు.బ్రేక్ ది చైన్ పేరులో ఇప్పటికే మహారాష్ట్రలో కఠిన ఆంక్షలు అమలవుతున్నాయి. అయితే కరోనా కేసుల్లో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడంలేదు. కొన్ని రోజులుగా విపరీతంగా కేసులు నమోదు అవుతున్న తీరు యావత్ దేశాన్ని ఆందోళనకు గురి చేస్తుంది. ప్రభుత్వం ఎన్ని రకాలుగా కట్టడి చర్యలు తీసుకున్నప్పటికీ కరోనా విలయతాండవం కొనసాగుతోంది.భారీ సంఖ్యలో ఆసుపత్రులు ఉన్నప్పటికీ, వైద్యుల కొరతతో పాటు మందుల కొరత ఎక్కువగా ఉంది. దీంతో సెమీలాక్‌డౌన్ కాదు.. సంపూర్ణ లాక్‌డౌన్ అమలకు స్థానిక అధికార యంత్రాంగాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ విధంగా కొత్త ఆంక్షలు పెడుతున్నాయి.

# వాతావరణంలో వైరస్



హైదరాబాద్, ఏప్రిల్ 19, గరంలో కరోనా వైరస్ విజృంభిస్తూ రోజు వందలాది పాజిటివ్ కేసులు నమోదైతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తుంది. జనం బయటకు వెళ్లాలంటే వైపు నుంచి మహమ్మారి సోకుతుందోనని జంకుతున్నారు. రెండు రోజల కితం గాంధీలో ఒక రోజు 35మంది చనిపోవడంతో వైరస్ తీవ్రత ఏవిధంగా ఉ ంటుందో అర్ధమైతుంది. దీనికి తోడు వాతవరణంలో మార్పులు వచ్చి వర్షాలు కురువడంతో వైరస్ మరింత విస్తరించే అవకాశం ఉందని వైద్యులు పేర్కొంటున్నారు. జలుబు,దగ్గు, జ్వరం లక్షణాలు ఉన్నవారి సంఖ్య పెరుగుతుందని, వారం రోజుల పరిధిలో రెండుసార్లు అకాల వర్షాలు పడటంతో కరోనా రెక్కలు కట్టుకునే పరిస్దితి ఉంటుందని జిల్లా వైద్యాధికారులు భావిస్తున్నారు. ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఉదయం సూర్యరశ్మికి గంటపాటు నిలబడాలని, వేడినీళ్లు, గ్రీన్‌టీ తీసుకోవాలని సూచిస్తున్నారు.కొన్ని ప్రాంతాల్లోని మార్కెట్లు, మాల్స్, వస్త్రదుకాణాలు, టీ సెంటర్ల వద్ద ప్రజలు గుంపులుగా చేరుతూ బౌతికదూరం పాటించకపోవడంతో చల్లబడ్డ వాతావరణంతో పక్కవారికి త్వరగా వైరస్ సోకుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గ్రేటర్ మూడు జిల్లాల పరిధిలో మంగళవారం పాజిటివ్ కేసులు జీహెచ్‌ఎంసీలో 361, మేడ్చల్ మల్కాజిగిరి 245, రంగారెడ్డి 206 కేసులు నమోదు కావడంతో ఈనెలావరకు రెండింతలు పెరగవచ్చని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా కరోనా టెస్టుల కోసం జనం బారులు కడుతున్నారు. గ్రేటం ఒక్కొక్కఆరోగ్యకేంద్రానికి100వ ంందికిపై గావస్తున్నట్లుఆసుపత్రుల ంసిబ్బంది వెల్లడిస్తున్నారుఒక పక్క టీ కా కోసం జనం బారులు, మరోపక్క టెస్టులకు జనం రావడంతో వీరి ద్వారా మిగతవారికి వైరస్ సోకేతుందని, వైద్య సిబ్బంది వేర్వేరు గదులు ఏర్పాటు చేస్తే కొంతమేరకు కరోనా విస్తరించకుండా కట్టడి చేయవచ్చని వైద్య కేంద్రాలకు వచ్చి పలువురు సూచిస్తున్నారు. గత పదిరోజుల నుంచి పాజిటివ్ కేసులు పెరగడంతో ప్రైవేటు ఆసుపత్రుల పడకలు నిండిపోయాయి. ప్రభుత్వ దవఖానలైన తరువాత రావడంతో చికిత్స అందించడం కష్టంగా మారిందని గాంధీ వైద్యులు పేర్కొంటున్నారు.

# సచివాలయ ఉద్యోగుల మృతి దురదృష్టకరం

## ఉద్యోగులకు ఇంటి నుంచే విధులు నిర్వర్తించే అవకాశం కల్పించాలి - నారా చంద్రబాబునాయుడు



అమరావతి ( విభారె ప్రతినిధి) ప్రభుత్వ విధులు నిర్వర్తిస్తున్న కరోనా బారిన పడకుండా ఉద్యోగులు సంరక్షణకు ప్రభుత్వం అన్ని విధాలా రక్షణ చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందని చంద్రబాబు నాయుడు అన్నారు. వారం రోజుల వ్యవధిలో సచివాలయంలో ముగ్గురు ఉద్యోగులు కరోనా బారిన పడి మృతి చెందడం రాష్ట్రంలో ఉ న్న భయంకర పరిస్థితికి అద్దం పడుతుందని అయన అన్నారు. కరోనాతో సాధారణ పరిపాలన శాఖ సెక్షన్ ఆఫీసర్ రవికాంత్, ఆర్థిక శాఖలో అసిస్టెంట్ సెక్రటరీ పద్మారావు, పంచాయితీ రాజ్ సెక్షన్ ఆఫీసర్ శాంతి కుమారి మృతి చెందడం దురదృష్టకరం, బాధాకరం. బాధిత కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వ అన్ని విధాల ఆదుకోవాలి. ప్రభుత్వ నిర్లక్ష్యం, ప్రణాళికా లోపం, అవగాహనా రాహిత్యంతో ప్రభుత్వ ఉద్యోగులు కరోనా బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఉద్యోగుల రక్షణపై ముఖ్యమంత్రి ఎందుకు శ్రద్ధ పెట్టడం లేదు? తాడేపల్లి ప్యాలెస్ నుంచి ముఖ్యమంత్రి కాలు బయటకు పెట్టకుండా ఉద్యోగులను మాత్రం తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని బెదిరింపులకు దిగడం దుర్మార్గమని అయన అన్నారు. కరోనాపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అలసత్వం ప్రదర్శించడం వల్లే రాష్ట్రంలో కరోనా విశ్వరూపం చూపిస్తోంది. ఆదాయం కోసం మద్యం దుకాణాల వద్ద ఉపాధ్యాయులకు డ్యూటీలు వేసి జగన్ ప్రభుత్వం వేధించింది. కరోనా నియంత్రణలో విఫలమైన ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. కోవిడ్ సెకండ్ వేవ్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉ ద్యోగుల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ వాక్సినేషన్ ను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలి. ఉ ద్యోగులకు ఎన్-95 మాస్కులు, పిపిఇ కిట్లు, శానిటైజర్ వంటివి అందజేయడంతో పాటు ఇంటి నుంచే విధులు నిర్వర్తించేలా ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. కరోనా బారిన పడిన ప్రభుత్వ, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలి. రిటైర్ అయిన ఉద్యోగుల ఆరోగ్యంపై కూడా శ్రద్ధ తీసుకుని మెరుగైన వైద్యం అందించాలి. అవసరమైన ఉద్యోగస్తులందరినీ ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించి వారికి తగిన సౌకర్యాలు కల్పించాలని అయన అన్నారు.

### పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కార్తికేయ మిశ్రా

ఏలూరు, (ఏప్రిల్ 19)( విభారె విలేకరి) .:ఏలూరు కలెక్టరేట్ లో ని కలెక్టర్ చాంబర్లో ఆయన బాధ్యతలు తీసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో మంచి టీం అధికారులు ఉన్నారని వారందరితో గత కలెక్టర్ రేవు ముత్యాల రాజు గారు జిల్లాలో అధికారులతో కోఆర్డినేషన్ చేసి బాగా పని చేయించారని ఆన్నారు. ఆయన చేసిన ఇంటర్వెన్షన్ ఆన్నీ కూడా ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను ఎస్సీ ,ఎస్ టి ,మహిళలు , వృద్ధులకు సంబంధం చిన అన్ని కార్యక్రమాలు అర్హులకు అదేవిధంగా చుస్తానని అన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేవిధంగా కృషి చూస్తామన్నారు. జిల్లాలో కోవిడ్ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జాయింట్ కలెక్టర్ ,ఆర్ డి వో లు పోలీస్ శాఖ తో కలిసి పని చేసి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడటం జరుగుతుందని ఆయన తెలిపారు . జిల్లా ప్రజలకు ఎవరికైనా ఏమైనా ఇబ్బంది కలిగినట్లయితే తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు పని చేస్తానని అన్నారు. జిల్లాలో మంచి టీమ్ ఉందని టీం వర్క్ తో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాడం జరుగుతాదన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 20 ఏప్రిల్ 2021

## భయాందోళనలో ప్రజలు

దేశంలో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వారి భయం కరోనా పెరిగిపోతుందేమోనని కాదు. సంచలన, అనూహ్య నిర్ణయాలు తీసుకోవడంలో ప్రదాని మోడీ రికార్డే వేరు. కేసులు, మరణాల సంఖ్యను సాకుగా చూపి మళ్లీ దేశంలో లాక్ డౌన్ విధిస్తారేమోననేది వారి భయం. గతంలో లాక్ డౌన్ విధించి కరోనాను కట్టడి చేశామని ప్రభుత్వాలు జబ్బలు చరుచుకున్నాయి. కానీ ఆకలిదప్పులతో ఎన్ని వేలమంది ప్రాణాలు కోల్పోయారో లెక్కలేదు. ఉపాధి లేక అప్పుల ఊబిలో తల ఎత్తుకోలేక ఎంతమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారో లెక్కలు లేవు. యూనివర్శల్ వాక్సినేషన్ పై శ్రద్ధపెట్టాల్సిన ప్రభుత్వాలు ఎన్నికలలో బిజీ అయిపోతున్నాయి. కరోనా కట్టడి తూతూ మంత్రంగా సాగుతోంది. కరోనా కట్టడి నిధి 35 వేల కోట్లు కేంద్ర ఖాతాలోనే మూలుగుతోంది. పెట్రోలు, డీజెల్ పై విధించిన అదనపు పన్నులూ సర్కారీ ఆదాయాన్ని ఇబ్బడి ముబ్బడిగా పెంచుతున్నాయి. కానీ రోజువారీ కష్టపడి ఉపాధి పొందేవాడి కడుపు మాత్రం ఖాళీగా ఉంది. చేసిన అప్పులు తీర్చలేక వెతలు పడుతున్నాడు. ఈ స్థితిలో కరోనా పెరిగిందని మరోసారి లాక్ డౌన్ విధిస్తే వారి బ్రతుకు దుర్భరమే. కుంభమేళాలు, ఎన్నికల ఉత్సవాలు, మద్య విక్రయాలతో బారత్ ను పరిపుష్టం చేయడం మానుకుంటే కరోనా విజ్రుంభణ కొంతవరకూ తగ్గే అవకాశం ఉంటుంది. అక్కడ మాత్రం ప్రభుత్వాలు స్వేచ్ఛ కల్పించి , లాక్ డౌన్ ల రూపంలో సామాన్యుడి కడుపుపై కొట్టే చర్యలు తీసుకోవద్దని యావత్ భారతావని కోరుకుంటోంది.భారత దేశంలో ప్రాణాలకు విలువ లేదు. మత విశ్వాసాలు, భావోద్వేగాలు, రాజకీయాలు రాజ్యం చేస్తుంటాయి. పర్వదినాల్లో ఉత్సవ మూర్తులను ఊరేగిస్తుంటారు. ఆ దేవుళ్లు కేవలం సందర్శనకు మాత్రమే తప్ప వరాలు ఇవ్వరనేది ప్రతీతి. దేశంలో చట్టాలు అదే విధంగా ఉత్సవ విగ్రహంగా మారిపోతున్నాయి. ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. నాయకులు అధికారం కోసం పడే ఆరాటంలో, చేసే పోరాటంలో అర శాతమైనా ప్రజలకోసం వెచ్చించడం లేదు. ఆలోచించడం లేదు. ఫలితంగానే రెండు లక్షల చేరువలో రోజువారీ కరోనా కేసులు, వెయ్యి కి దరిదాపుల్లో మరణాలకు చేరిపోయాం. ఇదంతా ప్రభుత్వం నియంత్రణ పగ్గాలు వదిలేసిన పాపమే. అమెరికా వంటి పాశ్చాత్య దేశాల తరహాలో భారత ప్రజలు క్రమశిక్షణ కలిగిన పౌరులు కాదు. తొలి నుంచి రాజకీయ వ్యవస్థ వారిని ఆ విధంగా తయారు చేసింది. చట్టం, నిర్బంధం ఉన్నప్పుడు మాత్రమే వారు కొంతమేరకు అదుపులో ఉంటారు. ఉత్సవాలు, ఎన్నికలు, సభలు, సమావేశాలు, వేడుకలకు ప్రభుత్వాలు పచ్చ జెండా ఊపడంతోనే దేశంలో మరోసారి కరోనా విజృంభణకు అవకాశం ఏర్పడింది. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటామన్న చందంగా ఇప్పటికీ ప్రభుత్వాలు బ్రేకులు వేసేందుకు సిద్ధం కావడం లేదు. ఉత్సవాలు, ప్రజాసమూహాలు గుమికూడే వేడుకలు, ఎన్నికల వంటి అంశాల్లో యథేచ్ఛగా స్వేచ్ఛనిస్తున్నారు. తమకు కావాల్సింది ఓట్లే తప్ప ప్రజల ప్రాణాలు కాదని నాయకులు తమ చేతలతో తేల్చి చెప్పేస్తున్నారు. తాము ప్రాధాన్యమిచ్చేది మత పరమైన సెంటిమెంట్లకే తప్ప ప్రజారోగ్యానికి కాదనీ నిరూపిస్తున్నారు.బారత్ లో గడచిన ఏడాది రెండు నెలలకు పైగా కొనసాగిన లాక్ డౌన్లతో ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయిపోయింది. దిగువ మధ్యతరగతి ప్రజలు పేదరికంలోకి జారిపోయారు. ప్రభుత్వం చాలా కఠినంగా నియంత్రించేందుకు చర్యలు తీసుకుంది. ఉపాధి కోల్పోతున్నా ప్రజలు సహకరించారు. ప్రజల ఆదాయం , జీవన భృతి పక్కనపెట్టిన సర్కారులు తమ ఆదాయానికి మొదటిపీట వేసుకున్నాయి. నియంత్రణలు సడలించిన తొలిరంగాల్లో మద్యం విక్రయాలకు అనుమతులిచ్చాయి. కరోనా కట్టడిపై ప్రభుత్వాల చిత్తశుద్ధి ఆనాడే వెల్లడైంది. తాజాగా కూడా రెండో విడత కరోనా విజృంభిస్తుంటే పాఠశాలలపై ఆంక్షలు పెడుతున్నారు. మద్యం షాపులు, బార్లను యథేచ్ఛగా నడుపుతున్నారు. ఉత్తరాఖండ్ వంటి చోట్ల కుంభమేళాలకు అనుమతిచ్చేశారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన లక్షలాది మందికి వ్యాధి సోకే ప్రమాదం ఏర్పడింది. వారంతా కరోనా రాయబారులుగా మళ్లీ దేశ వ్యాప్తంగా ఈ రోగాన్ని పంపిణీ చేసే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతమున్న విపత్కర పరిస్థితులలో ఏ కారణాలతో అనుమతినిచ్చారో ప్రభుత్వ పెద్దలే చెప్పాలి. దేశంలో ఇంకా ఒక శాతం ప్రజలకు కూడా టీకాలు వేయలేదు. రెండో విడత కరోనా పెరుగుతోంది. అయినా లక్షల ప్రజలు ఒక చోట గుమికూడి సామూహిక స్నానాలకు దిగుతున్నారు. ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని మించిన బాధ్యతారాహిత్యం మరొకటి ఉండదు. ప్రపంచంలో ఎక్కడా లేని వింత ఇది. వ్యాధిని అదుపు చేసే చర్యలు అంతంతమాత్రం. టీకాలు తగినన్ని లేవు. సామూహిక టీకా కార్యక్రమం పూర్తయ్యేందుకు రెండు సంవత్సరాలు పడుతుందని అంచనా. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో దేశ నవనాడులు కుంగిపోయేలా ఉత్పాతాల వంటి ఉత్సవాలను ప్రోత్సహించడమేమిటో ఎవరికీ అర్థం కాదు.ప్రజల్లో ప్రజాస్వామ్యం అంటే విపరీతమైన గౌరవం ఏమీ లేదు. తమకు వచ్చే సంక్షేమ పథకాలు, తమ ఓట్లకు వచ్చే నోట్లపైన శ్రద్ధ పెరిగింది. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ పథకాలు, పాలన తీరులో పెద్దగా మార్పులు లేవు. పథకాల పేరిట నిధులను పంచి పెట్టడమే . ప్రపంచం కనివినీ ఎరుగని రోగంతో బాధ పడుతున్నప్పుడు ఎన్నికల వంటి వాటిని వాయిదా వేస్తే కొంపలేమీ అంటుకుపోవు. అవసరమైతే రాష్ట్రపతి పాలనలో పెట్టవచ్చు. లేదంటే ఆపద్ధర్మ ముఖ్యమంత్రులుగా ప్రస్తుతమున్న పాలక వర్గాన్ని కొంతకాలం కొనసాగించవచ్చు. నూతన పథకాలతో ప్రజలకు వల వేయకుండా నిరోధించవచ్చు. పార్లమెంటు ఈ విపత్కాలంలో అవసరమైన చట్టం చేసి ఎన్నికల వంటి సామూహిక ఉపద్రవ ఘట్టాల నుంచి దేశానికి ఒక ఏడాదిపాటు వెసులుబాటు కల్పించవచ్చు. వాటన్నిటినీ వదిలేసి లక్షలాది మంది ప్రజలతో ఎన్నికల ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. నిజానికి ఈ ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి జరుగుతున్నట్లుగా కనిపించడం లేదు. పరోక్షంగా ప్రజల ప్రాణాలను అభద్రతలో నెట్టేసేందుకు పార్టీల కుట్రగా కనిపిస్తోంది. దేశంలో హెల్త్ ఎమర్జన్సీ వాతావరణం నెలకొని ఉంది. ప్రాణాలు కాపాడుకుంటేనే ప్రజాస్వామ్యం.

## ఆ బాధితులకు అండగా మహిళా కమిషన్

అమరావతి తూర్పుగోదావరి ఏజన్సీ చింతూరు మండలం చట్టి ఘటనపై ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ స్పందించారు. తన ఇద్దరు భార్యలు సుమతి, జయమ్మలపై భర్త కళ్యాణం వెంకన్న చేసిన పాశవిక దాడి, హత్యాయత్నాలు అమానుష చర్య అని ఆమె అన్నారు. చట్టీ ఘటనపై తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నయిం హస్మీ తో ఆమె ఫోన్ లో మాట్లాడారు. ఈఘటన పై సత్వతమే చర్యలు తీసుకుని ఆ మహిళలిద్దరకూ రక్షణ కల్పించాలి, మృగంలా ప్రవర్తించిన భర్త కళ్యాణం వెంకన్న ను తక్షణమే అరెస్టు చేయాలని ఆదేశించారు. చట్టీలో ఇద్దరు భార్యలపై మృగంలా ప్రవర్తించి అత్యంత కృరంగా హింసిస్తూ ఆ ఘటనలను మరో వ్యక్తితో వీడియోస్ తీయించడం మరీ పైశాచికమని ఆమోఎ అన్నారు. ఈ నెల 3న ఘటన జరిగినా బాధిత మహిళలు ముందుకొచ్చి 15 రోజులకు ధైర్యం చేసి చింతూరు పోలీసులకు ఫిర్యాదు చేయడం వల్ల ఘటన వెలుగులోకి వచ్చింది. ఒక భార్య పై పెట్రోలు పోసి, వేడివేడినీళ్ళల్లో చేతులు ముంచి చిత్రహింసలు పెట్టాడు. మరో భార్యను చేతులు కట్టేసి అత్యంత దారుణం గా కాళ్ళతో తొక్కిపెట్టి కటింగ్ ఫ్లయర్ , కత్తితో చెవి, ముక్కు కత్తి రించడం దారుణమని అమె అన్నారు. ఇద్దరు భార్యలపై విచక్షణా రహితంగా ప్రవర్తించి హత్యాయత్నం చేసిన కల్యాణం వెంకన్నను వెంటనే పోలీసులు అరెస్టు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలి. మృగంలా అఘాయిత్యానికి పాల్పడ్డ భర్త కల్యాణం వెంకన్న నుంచి ఆ మహిళలు తప్పించుకుని పుట్టింటికి పారిపోకపోతే వారి ప్రాణాలతో దక్కేవికావు. ఇలాంటి వేధింపులు ఎదుర్కొంటున్న మహిళలు, యువతులు ధైర్యంగా ముందుకువచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆమె అన్నారు. మహిళల రక్షణకు సిఎం జగన్ అండగా వున్నారు. మహిళలుపై వేధింపులకు గురిచేసే వారిపై కఠినమైన చట్టాలతో చర్యలు తీసుకుంటున్నారు. మహిళా కమిషన్ బాధితులకు అండగా నిలబడుతుంది.. వేధింపులు, సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలు ధైర్యంగా ముందుకు రండని ఆమె అన్నారు.

## పడిపోయిన టమాటా ధర- బేజారవుతున్న రైతన్నలు



హైదరాబాద్: చాలా రోజుల తర్వాత మళ్లీ టమాటా ధరలు పడిపోయాయి. ప్రస్తుతం మార్కెట్‌లలో కిలో టమాటా 10 నుంచి 20 రూపాయలకు అమ్ముతున్నారు. ప్రతి సంవత్సరం మే మాసంలో నీటి కొరత కారణంగా టమాటా ఉత్పత్తి తగ్గడం వల్ల ధరలు కాస్త ఎక్కువగానే ఉంటాయి. కానీ ఈసారి మాత్రం నీటి కొరత లేక పోవడంతో పెద్దయెత్తున రైతులు టమాటా పంట పండించారు. తీరా మార్కెట్‌కు తీసుకు వస్తే "గిట్టుబాటు" ధర రాక దిగాలు పడుతునారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల్లోనూ టమాటా ఉత్పత్తి బాగా ఉండడంతో హైదరాబాద్‌కు దిగుమతి చేస్తున్నారు. దీంతో ధర బాగా పడిపోయింది. నగరంలోని ప్రధాన హోల్‌సేల్ మార్కెట్టయిన గుడిమల్కాపూర్, ఎల్‌బి నగర్, బోయిన్‌పల్లి, రమాదన్నపేట, సికింద్రాబాద్ మోండా మార్కెట్‌తో పాటు రైతు బజార్లకు పెద్దమొత్తంలో టమాటా దిగుమతి జరుగుతోంది.సాధారణ రోజుల్లో నగరానికి రోజుకు 80 లారీల వరకు టమాటా దిగుమతి అవుతుండగా ప్రస్తుతం 120 నుంచి 130లారీల వరకూ దిగుమతి అవుతున్నాయి. హోల్‌సేల్ మార్కెట్‌లో 10 కేజీల టమాటా బాక్స్ 80 నుంచి 120 రూపాయలకు అమ్ముతున్నారు. రిటైల్ వ్యాపారులు కిలో 10 నుంచి 20 రూపాయల వరకు అమ్ముతున్నారు. కాగా ఎంతో కష్టించి పండించిన పంటకు సరైన ధర రావడం లేదని చేవెళ్ల నుంచి నగరానికి టమాటా తీసుకు వచ్చే నారాయణ విచారం వక్యక్తం చేశారు. టమాటా మార్కెట్‌కు తీసుకు వచ్చేందుకు అయ్యే రవాణా ఖర్చు కూడా రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే మెదక్ నుంచి నగ రానికి టమాటా తీసుకు వస్తున్న ఆంజనేయులు కూడా తాను ఎంతో కష్టించి పండించిన పంటకు ధర రావడం లేదనివిచారం వ్యక్తం చేశారు. భారీగా పంట దిగుబడి రావడం వల్లనే ధర పడిపోయిందని వ్యాపారులు చెబుతున్నారు. అయితే సాధారణ ప్రజలు మాత్రం టమాటా ధర తగ్గడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పాలు అందక అంగన్‌వాడీలా

### నందినీ డెయిరీ నుంచే ఆలస్యం

### మహిళలు, చిన్నారులకు అందని పోషకాలు

అమరావతి పాలు.. సకల పోషకాల గనులు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు సరైన పోషక పదార్థాలు అందాలని... తద్వారా రక్తహీనత, ఎదుగుదల లోపం, ప్రసవంలో సమస్యలు, శిశు మరణాలను నివారించాలన్న సదుద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో గత సంవత్సరం సెప్టెంబరు 1 నుంచి 'వైఎస్సార్ సంపూర్ణ పోషణ' పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. కర్ణాటకలోని నందినీ డెయిరీ నుంచి టెట్రా ప్యాక్‌లు తెప్పించి, వాటిపై విజయ డెయిరీ లోగో, రాష్ట్రప్రభుత్వ పథకం పేరుతో ఇస్తోంది. కానీ, గత కొన్నాళ్లుగా ఈ పాల సరఫరాకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. టెట్రాప్యాక్‌లను ప్యాకింగ్ చేయడానికి వినియోగించే అట్టపెట్టెల ధర రెట్టింపు కావడం, పాల సేకరణ ధర పెంపు, డీజిల్ ధరల పెరుగుదల.. ఈ కారణాలతో సరఫరాకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సమయానికి పాలు రాకపోవడంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాలు అందడం లేదు.రాష్ట్రవ్యాప్తంగా 257 ప్రాజెక్టుల పరిధిలోని 55,607 అంగన్‌వాడీ కేంద్రాల్లో 30,16,000 మంది చిన్నారులు, బాలింతలు, గర్భిణులు లబ్ధి పొందుతున్నారు. ఈ కేంద్రాలన్నింటికీ కలిపి 1.10 కోట్ల లీటర్ల పాలు అవసరం. దీని కోసం ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్.. కర్ణాటకలోని నందినీ డెయిరీకి లీటరుకు రూ.47.25 ఇచ్చేలా ఒప్పందం చేసుకుంది. పాలు ఆరు నెలలు నిల్వ ఉండే టెట్రా ప్యాక్‌లు ప్రతి నెలాఖరుకు రావాలి. కానీ ఇవి పది రోజులు ఆలస్యంగా వస్తున్నాయి. టెట్రాప్యాక్‌లను ప్యాకింగ్ చేసే అట్టపెట్టెల ముడిసరకు ధర కిలో రూ.8 నుంచి రూ.15కు పెరిగింది. వేసవి కావడంతో పాలసేకరణ ధరను



పెంచారు. అందువల్ల లీటరుకు రూ.5 అయినా పెంచాలని నందినీ డెయిరీ అడిగినా.. రాష్ట్ర ఆర్థికపరిస్థితి దృష్ట్యా పెంచలేమన్నారు. దాంతో పాలు ఆలస్యమైనా అడగలేని పరిస్థితి నెలకొంది.

## కాఫీతో కాసులు - మిరియాలతో సిరులు..



అమరావతి /విశాఖపట్నం : రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో పండుతున్న పంటలు సిరులు కురిపిస్తున్నాయి. మన మన్యం ఉత్పత్తులకు పొరుగు రాష్ట్రాలతోపాటు విదేశాల్లోనూ మంచి డిమాండ్ ఉంది. ముఖ్యంగా అరకు కాఫీ, మిరియాల పంటలకు కాసులుపంట పండుతోంది. ఎరువులు, రసాయనాలు వినియోగించకుండా పండించే పంటలను పట్టణ ప్రాంతాల ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. అంతేకాదు ఇప్పటికి కొన్ని గిరిజన ప్రాంతాల్లో వారంతపు సంతల్లో అటవీ ఉత్పత్తుల విక్ర యాలు సాగుతుంటాయి. అయితే గిరిజనుల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి వారికి ఎక్కువ లాభాలు సమకూర్చేందుకు ప్రభుత్వం గిరిజన కార్పోరేషన్ ద్వారా వారికి అనేక సౌకర్యాలను సమకూరుస్తోంది. ఏజన్సీ ప్రాంతమైన అరకులో పండించే కాఫీకి దేశవ్యాప్తంగానే కాదు విదేశాల్లో కూడా మంచి డిమాండ్ ఉంది. ఏజన్సీ ప్రాంతాల్లోని లక్షా 58 వేల ఎకరాల్లో కాఫీ పంటను పండిస్తున్నారు. 11వేల మెట్రిక్ టన్నుల కాఫీ గింజల ఉత్పత్తి జరుగుతోంది. ఏజన్సీ ప్రాంతాల్లో పండే పసుపు, కొన్ని కూరగాయలకు కూడా డిమాండ్ ఉంది.ఐదు వేల నుంచి ఆరు వేల ఎకరాల్లో పసుపు పంటను రైతులు పండిసున్నారు. ఏజన్సీ ప్రాంతాల్లో పండే పసుపునకు ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. వీటిని దేశం లోని పలు ప్రాంతాలకు గిరిజన కార్పోరేషన్ ఎగుమతి చేస్తోంది కూడా. ఇక ఏజన్సీ ప్రాంతాల్లో పండే మిరియాలకు విదేశాల్లో ఎక్కువ డిమాండ్ ఉండడంతో ఇటీవల కాలంలో విదేశాలకు మిరియాల ఎగుమతులు ఊపందుకున్నాయి.ఉత్తరాంధ్ర ఏజన్సీ ప్రాంతాల్లోని 98 వేల ఎకరాల్లో మిరియాల పంటను రైతులు పండిస్తున్నారు. సుమారు మూడు వేల నుంచి నాలుగు వేల టన్నుల మిరియాల ఉత్పత్తి జరుగుతోంది. ఉత్తరాంధ్ర ఏజన్సీ ప్రాంతాల్లోని 96 వేల ఎకరాల్లో పండే మిరియాలను విదేశాలకు ఇటీవల కాలంలో ఎక్కువగా ఎగుమతి చేస్తున్నారు. చింతపల్లి, పాడేరు, అనంతగిరి ఏజన్సీ ఏరియాల్లో కాఫీ పంటతో పాటు మిరియాల పంటలను కూడా అంతర పంటగా వేస్తున్నారు.

## జల సంరక్షణ అందరి బాధ్యత

### చర్యలు తీసుకోకుంటే మున్ముందు ఇక్కట్లే

విశాఖపట్టణం,ఏప్రిల్19(ఆర్ఎన్ఎ): జిల్లాలో జలసంవరక్షణపై అవగాహన పెంచేందుకు చర్యలను చేపడుతున్నామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కాల్వలు, చెరువుల్లో పూడికలు తొలగించడం వంటి పనులు చేపడుతున్నామన్నారు. విశాఖలాంటి నగరాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోకుండా చూసుకోవాలి. ఎప్పటికప్పుడు వృథా నీటిని, వర్షపు నీటిని భూగర్భంలోకి మళ్లించాల్సి ఉందన్నారు. జలసంరక్షణ గురించి విద్యార్థుల ద్వారా ప్రజలకు చెప్పిస్తేనే అందరికీ అర్థమవుతోంది. ఇంకుడుగుంతల నిర్మాణం, వాటి ఆవశ్యకత తెలియజేయాలి. ఇంకుడుగుంతల వల్ల కేవలం మనకు మాత్రమే కాకుండా మన పరిసరాల్లోనూ భూగర్భ జలాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.జిల్లాలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలకు 133 టీఎంసీల నీరు అవసరం. ప్రస్తుతం 44 టీఎంసీలే అందుబాటులో ఉంది. ఇంత భారీ కొరతను పోలవరం, సుజల స్రవంతి పథకాల ద్వారా అధిగమించనున్నామని, ఈ మేరకు కార్యాచరణ సిద్ధమైందన్నారు. అలాగే ప్రజల్లో జలసంరక్షణ బాధ్యతను తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. నీటి సంరక్షణను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నీటిని అవసరమైన ప్రాంతాలకు మళ్లించి వాడుతున్నాం. మన అవసరాలను గుర్తించి, కావాల్సినదానికంటే తక్కువ నీటిని వాడుకోవటాన్ని అలవాటు చేసుకోవాలి. వ్యర్థ జలాన్ని తిరిగి వినియోగించడంపైనా దృష్టి పెట్టాలన్నారు. నీటి వాడకంలో నిర్వహణ గురించి ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి. లేకపోతే రానున్న రోజుల్లో నీటి యుద్ధాలు వచ్చే అవకాశాలున్నాయి. ఎంత నీటిని వాడుతున్నామో అంతే నీటిని భూమిలోకి ఇంకించాల్సిందే అన్నారు. నీటి వినియోగం, జలసంరక్షణ, ఇంకుడు గుంతల ఆవశ్యకత వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలి. ఇంకుడు గుంతలు ,వర్షపు నీటిని సంరక్షణ, తదితర అంశాలపై సిఎం చంద్రబాబు నాయుడు అందరికి అవగాహన పెంచేలా అనేకచర్యలు చేపట్టారని అన్నారు. ప్రతీ ఒక్కరికి నీటి సంరక్షణ గురించి అవగాహన ఉండాలి. యువత, విద్యార్థులు ఒక ఉద్యమంలా అందరిలోనూ చైతన్యం తేవాలి. ఇంకుడుగుంతలను తవ్వించటం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించాలి. ముందుగా మీరు తవ్వి, అందరితోనూ తవ్వించండి. సముద్ర నీరు ఎంత ఉన్నా ప్రయోజనం ఉండదని తెలిసిందే.అందుకే వర్షం నీటిని అందరూ బాధ్యతగా సంరక్షించుకోవాలన్నారు. ప్రస్తుతం మన అవసరాలకు తగినట్లుగా నీటి వనరులు ఉండాలంటే దానిని ఆదా చేయటమే శరణ్యం అన్నారు. నీటి సంరక్షణ కోసం పూర్వమే హెచ్చరించేవారు. ప్రస్తుతం నీటిని కొనుక్కోవాల్సి వస్తోంది. విద్యుత్తు సబ్‌స్టేషన్ల నిర్వహణకు కూడా నీరు అవసరమే. ప్రస్తుతం నీటి కొరత వల్లనే సోలార్, విండ్ పవర్లపై ఆధారపడాల్సి వస్తోంది.

## భార్యలకు నరకం చూపించిన భర్త

కాకినాడ తూర్పుగోదావరి జిల్లా చింతూరు మంచట్టి లో దారుణం జరిగింది. తన ఇద్దరు భార్యలపై అనుమానం తో శాడిస్టు భర్త కృరత్వం ప్రదర్శించాడు. వారిద్దరికి నరకం చూపించాడు. తాళ్లతో బంధించి వారి శరీరంపై ఇష్టానుసారంగా వాతలు పెట్టి చిత్రహింసలు పెట్టాడు. కళ్యాణం వెంకన్న తన ఇద్దరి భార్యలకు వేరే వ్యక్తులతో వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో వేధింపులు ప్రారంభించాడు. భార్యల శీలం పై అనుమానంతో ప్రాతివత్యం నిరూపించుకోవాలంటూ మరుగుతున్న నీళ్లలో చేయి పెట్టించాడు. వివాహేతర సంబంధం ఉందన్న కారణంతో దారుణంగా కొట్టి చిత్రహింసలకు గురిచేసాడు. జరిగిన తతంగం అంతా తన సెల్ ఫోన్ లోనే చిత్రీకరించాడు. మరో భార్య ముక్కు, చెవులు కత్తిరించాడు. బాధిత మహిళలు చింతూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది.

## కర్నూలు పలు విద్యాసంస్థల్లో కోవిడ్ కేసులు

కర్నూలు కర్నూలు జిల్లాలోని విద్యాసంస్థల్లో కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. రోజూ పదుల సంఖ్యలో పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. సెకెండ్ వేవ్లో పాఠశాలలు, కళాశాలలు వైరస్ వ్యాప్తి కేంద్రాలుగా మారుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలను బడికి పంపాలా వద్దా అని తల్లిదండ్రులు సంకట స్థితిని ఎదుర్కొంటున్నారు. మరోవైపు కోవిడ్ బారిన పడిన విద్యార్థులకు డాక్టర్ల సలహాలతో చికిత్స అందిస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి సాయిరాం తెలిపారు.. హాస్టల్స్ తో అనుబంధం ఉన్న పాఠశాలలో ఎక్కువగా కేసులు వచ్చినట్లు ఆయన అన్నారు

## ఈజిప్టులో ఘోర రైలు ప్రమాదం.....

### 11 మంది మృతి

కైరో ఈజిప్టులో ఘోర రైలు ప్రమాదం జరిగింది. ఈజిప్టులో రాజధాని కైరోకు ఉత్తరాన ఉన్న బన్హాలో ఓ ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో 11 మంది మృతి చెందారు. మరో వంద మందికిపైగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. స్థానికుల సహాయంతో క్షతగాత్రులను దవాఖానకు తరలిస్తున్నారు. కైరో నుంచి డెల్టాలోని మన్సౌరాకు వెళ్తుండగా టోక్ అనే పట్టణం వద్ద ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు. మొత్తం నాలుగు బోగీలు పట్టాలు తప్పినట్లు తెలిపారు. బోగీల్లో చిక్కకున్నవారిని బయటకు తీస్తున్నారు.సహాయక చర్యల్లో 60కిపైగా అంబులెన్స్‌లు పాలుపంచుకున్నాయని చెప్పారు. గాయపడినవారిలో ఎక్కువమంది చిన్నారులు ఉన్నట్టు స్థానిక మీడియా తెలిపింది. చాలామందికి కాళ్లు, చేతులు విరిగాయని వెల్లడించింది. రైలు ప్రమాద ఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. కాగా, గత నెలల్లో రెండు రైళ్లు ఢీకొన్న ఘటనలో 32 మంది మృతి చెందగా, 165 మంది గాయపడ్డారు.

## కర్నూలులో ఆర్టీసీ బస్సు బోల్తా..30 మందికి గాయాలు

కర్నూలు జిల్లాలోని చాగలమర్రి మండలంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు టైర్ పేలి పల్టీలు కొట్టింది. బస్సులో ప్రయాణిస్తున్న 30 మందికి గాయాలు కాగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను వెంటనే ఆళ్లగడ్డ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన పెద్ద బోధనం గ్రామంలో చోటు చేసుకుంది. కడప నుంచి కర్నూలు వస్తుండగా ప్రమాదం జరిగింది

## న్యాయం చేస్తాం

విశాఖపట్నం విశాఖలో కలకలం రేపిన జుత్తాడ హత్య కేసుపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ ,మంత్రి అవంతి శ్రీనివాసరావును జుత్తాడ బాధిత కుటుంబ సభ్యులు కలిశారు. నిదితుడ్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి,నిందితుడుని కఠినంగా శిక్షించాలని బాధితుడు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. జుత్తాడ పరిసర ప్రాంతాల్లో రెవెన్యు సర్వే చేసి,అప్పలరాజు ఆక్రమించికున్న ఆస్తులను ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలని, ప్రభుత్వం తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. మరోవైపు నగర కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా ను కలిశారు. కుటుంబాన్ని హత్య చేసిన నిందితు లను కఠినంగా శిక్షించాలని కోరినట్లు తెలిపారు.కలెక్టర్ సిపి న్యాయం చేస్తామని హమీ ఇచ్చారని చెప్పారు.

# ఆ ముగ్గురు హ్యాండ్సప్...

తిరుపతి, ఏప్రిల్ 19, (న్యూస్ పల్స్) తిరుపతి ఉప ఎన్నిక ఫలితం ఎలా ఉండబోతోందన్న విషయంలో ఎవ్వరికి సందేహం లేదు. అధికార వైసీపీ ఇక్కడ పాగా వేసి తన సిట్టింగ్ సీటు నిలబెట్టుకుంటుందనే అందరూ చెపుతున్నారు. పరిణామాలు కూడా అలాగే ఉన్నాయి. అయితే ఆ పార్టీ నిర్దేశించుకున్నట్టుగా 3 లక్షల మెజార్టీ వస్తుందా ? రాదా ? ఈ మెజార్టీని విపక్ష పార్టీలు ఎంత వరకు తగ్గిస్తాయన్న సందేహం ఒక్కటి మాత్రమే మిగిలి ఉంది. వైసీపీ రాష్ట్ర వ్యాప్తంగా ఎంత ఫుల్ స్వింగ్‌లో ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రత్యేకించి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే ఉన్నా.. ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీ యాక్టివిటీస్ లో అంత చురుకుగా ఉన్నారా? అనే ప్రశ్న తలెత్తుతోంది. వారిలో వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి, గూడురు ఎమ్మెల్యే వరప్రసాద్ ల విషయంలో చర్చ జరుగుతూ ఉంది. వీరిద్దరిలో రామనారాయణ రెడ్డి అసలు నియోజకవర్గంలో కేడర్‌కే అందుబాటులో ఉండడం లేదని పార్టీ నేతలే చెపుతున్నారు. ఉంటే ఆయన హైదరాబాద్‌లో ఉండడం లేదా నెల్లూరులో ఉండడమో చేస్తున్నారట. కాంగ్రెస్‌లో ఓ వెలుగు వెలిగిన ఆయన రాజశేఖర్‌రెడ్డి మరణాంతరం కూడా కిరణ్‌కుమార్ రెడ్డి మనిషిగా జిల్లా రాజకీయాలు శాసించారు. ఆ తర్వాత జగన్‌ను తీవ్రంగా విబేధించి టీడీపీలో చేరారు. అక్కడా ప్రయార్టీ లేకపోవడంతో గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరి వెంకటగిరి ఎమ్మెల్యే అయ్యారు. సీనియార్టీకి తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని అధిష్టానంపై ఆగ్రహంతో ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇక జగన్‌ను సైతం ఆయన విమర్శిస్తున్నారు. ఈ ఉప ఎన్నికను కూడా ఆయన పట్టించుకోకపోవడంతో పార్టీ అధిష్టానం వెంకటగిరి బాధ్యతలు ఇద్దరు మంత్రులకు అప్పగించింది. అసలు అధిష్టానం సైతం ఆయన్ను పట్టించుకోకుండా వెంకటగిరిలో ప్రచారం చేస్తోంది. ఇక ఇక గుడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ కూడా గతంలో అంత యాక్టివ్ గా లేరు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తిరుపతి ఎంపీగా ఎంతో క్రియాశీలక పాత్ర పోషించిన ఆయన ఇప్పుడు ఎమ్మెల్యే అయ్యాక గూడూరులో గ్రూపు రాజకీయాలకు కేంద్ర బిందువు అయ్యారు. రెడ్డి సామాజిక వర్గంతో పాటు పార్టీలో సీనియర్ నేతలను ఆయన పట్టించుకోవడం లేదు. దీంతో ఆయనపై సొంత పార్టీ కేడర్లోనే తీవ్రమైన వ్యతిరేకత ఉంది. వైసీపీ అధిష్టానం ఆయన్ను కూడా పట్టించుకోకుండా తన డైరెక్షన్‌లోనే గూడూరులో ప్రచారం చేస్తోంది. ఇక సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి కూడా పైకి చెప్పుకోకపోయినా లోలోన రగులుతున్నారు. ఈ ఉప ఎన్నికల ప్రచారాన్ని ఆయన లైట్ తీస్కున్నారనే అంటున్నారు. గతంలో జడ్పీ చైర్మన్‌గా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉండడంతో పాటు సోమిరెడ్డి లాంటి నేతను రెండు సార్లు ఓడించి? పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిలబెట్టినా తనకు కనీసం ప్రయార్టీ ఇవ్వలేదని ఆయన కొద్ది రోజులుగా అంటీముట్టనట్టుగా ఉంటున్నారు. దీనికి తోడు కోటంరెడ్డితో పాటు మంత్రి అనిల్‌తో ఉన్న గ్యాప్ నేపథ్యంలో కాకాణ అసమ్మతి నివురు గప్పిన నిప్పులా ఉంది. ఇక పైకి చెప్పుకోకపోయినా తిరుపతిలో భూమనకు ఇటీవల కార్పోరేషన్ ఎన్నికల్లో ప్రయార్టీ ఇవ్వలేదని ఆయన కూడా రగులుతున్నారు. మరి వీరి అసమ్మతి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు / మెజార్టీపై ఎంత వరకు ప్రభావం చూపిస్తుందో ? చూడాలి.

# చంద్రబాబుకు జేసీ సలహా

అనంతపురం, ఏప్రిల్ 19, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పరిషత్ ఎన్నికల ను బహిష్కరించడానికి పరోక్షంగా జేసీ దివాకర్ రెడ్డి కారణం. జేసీ దివాకర్ రెడ్డి తొలి నుంచి ఎన్నికలను బహిష?కరించాలని చెబుతూ వస్తున్నారు. అధికార పార్టీ చేస్తున్న ఆగడాలను ఎదుర్కొనలేమని, ఆర్థికంగా, కేసుల పరంగా ఇబ్బందులు పడటం వృధా అని జేసీ దివాకర్ రెడ్డి పదే పదే చెబుతూ వస్తున్నారు. అయినా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసినా తెలుగుదేశం పార్టీకి విజయం దక్కలేదు. జేసీ దివాకర్ రెడ్డి రాజకీయాల నుంచి తాను తప్పుకున్నానని చెబుతున్నా తాడిపత్రి, అనంతపురం రాజకీయాల్లో యాక్టివ్ గానే ఉన్నారు. వరస కేసులు తమ కుటుంబంపై నమోదవుతున్నా, ఆర్థికంగా తమను అధికార పార్టీ దెబ్బతీస్తున్నా ఉగ్గపట్టి పార్టీలోనే ఉన్నారు. మరే పార్టీలోకి వెళ్లలేక, టీడీపీలోనే ఉండి తమ రాజకీయ భవిష్యత్ ను తేల్చుకోవాలని జేసీ దివాకర్ రెడ్డి భావిస్తున్నారు. ఈనేపథ్యంలో పరిషత్ ఎన్నికల్లో పోటీ చేయవద్దని ఆయన చంద్రబాబుకు చెప్పారని తెలిసింది. ఎన్నికలను బహిష్కరించాలని మున్సిపల్ ఎన్నికల సమయంలోనే చంద్రబాబుకు జేసీ దివాకర్ రెడ్డి సూచించారట. అయితే ఆయన మాటను చంద్రబాబు పెద్దగా పట్టించుకోలేదు. ఫలితాల తర్వాత జేసీ దివాకర్ రెడ్డి మరోసారి చంద్రబాబుకు చెప్పారని తెలుస్తోంది. ఎన్నికల్లో పోటీ చేసినందున నష్టపోయేది పార్టీయేనని, ఆర్థికంగా తాము ఎదుర్కొనడానికి సిద్ధంగా లేమని జేసీ దివాకర్ రెడ్డి సూచనతో ఎన్నికల బరి నుంచి తప్పుకున్నారని తెలుస్తోంది. జేసీ దివాకర్ రెడ్డి చెప్పిన దాంట్లో లాజిక్ ను గమనించిన చంద్రబాబు పరిషత్ ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఎన్నికల్లో పోటీ చేసి మరింత మంది నేతలను పార్టీకి దూరం చేసుకునేందుకు చంద్రబాబు ఇష్టపడలేదు. అందుకే జేసీ దివాకర్ రెడ్డి మాటకు చంద్రబాబు విలువ ఇచ్చారంటున్నారు. మొత్తం మీద జేసీ దివాకర్ రెడ్డి సలహాతోనే చంద్రబాబు పరిషత్ ఎన్నికలకు దూరంగా ఉన్నారన్న కామెంట్స్ పార్టీలో వినపడుతున్నాయి.

# కొబ్బరిపై కరోనా ఎఫెక్ట్



అమలాపురం, ఏప్రిల్ 19, (న్యూస్ పల్స్)తూర్పుగోదావరి జిల్లాలో కొబ్బరి కాయల ధరలు గతంలో ఎన్నడూ లేనివిధంగా నేలను తాకుతున్నాయి. వెయ్యి పచ్చి కాయలు ఈ వేసవి సీజన్‌లో ఏటా రూ.13 వేలు పలికేవి. అంబాజీపేట మార్కెట్లో ప్రస్తుతం రూ.8 వేలకు మంచి ధర లభించడం లేదు. నాణ్యత కొంత తక్కువగా ఉండే రాజోలు, అమలాపురం తదితర మార్కెట్లలో రూ.6 వేల నుంచి రూ.7 వేలకు ధర మించడం లేదు. దీంతో, ఎకరాకు రైతులు రూ.5 వేల నుంచి రూ.7 వేల వరకూ నష్టపోతున్నారు. ఎకరాకు 1,200 కాయలు దిగుబడి వస్తుందని అంచనా. ప్రస్తుతం ఎకరాకు 800 కాయలకు దిగుబడి మించడం లేదు. తెల్లదోమ కారణంగా ఈ పరిస్థితి నెలకొంది. ఎకరాకు 400 కాయలు దిగుబడి తగ్గిపోతున్నాయి. దీనివల్ల ఎకరాకు మరో రూ.4 వేలు నష్టం చవి చూడాల్సి వస్తోంది. కురిడీ కొబ్బరి కాయల ధరలూ మందగించాయి. రూ.14,000 పలికాల్సిన పలకాల్సిన గటగట రకం పాత కాయలకు ప్రస్తుతం రూ.11,000 మాత్రమే ధర లభిస్తోంది. ఫలితంగా రైతులు రూ.3 వేలు వరకూ నష్టపోతున్నారు. ఈ ఏడాది సంక్రాంతి నెలలో ధరలు కొంత ఆశాజనకంగా ఉన్నాయి. ఆ తర్వాత ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్‌లో ధరలు క్రమంగా పతనమవుతూ వచ్చాయి. ఉగాది, శ్రీరామ నవమి పండగలు, మరో వైపు వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ధరలు ఆశాజనకంగా ఉంటాయని రైతులు భావించారు. అయితే, కరోనా సెకండ్ వేవ్ వారి ఆశలపై పూర్తిగా నీళ్లు చల్లింది. ఉత్తరాది రాష్ట్రాలైన ఢిల్లీ, గుజరాత్, బీహార్, మహారాష్ట్ర, హరియాణాలకు ఏటా ఇక్కడి నుంచి సీజన్లో కొబ్బరి కాయల ఎగుమతులు జోరందుకుంటాయి. దీంతో, ధరలు ఆశాజనకంగా ఉండొచ్చని రైతులు ఆశించారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో కరోనా ఉధృతి ఎక్కువగా ఉండడంతో కొన్ని రాష్ట్రాల్లో మార్కెట్ల సమయాన్ని కుదించారు. దీంతో, ఎగుమతులపై ప్రభావం చూపుతోంది. గతంలో ప్రతి రోజూ తూర్పుగోదావరి జిల్లా నుంచి వంద నుంచి రెండు వందల లారీల వరకు కొబ్బరి ఎగుమతులు చేసేవారు. ప్రస్తుతం దిగుబడి తగ్గడం, ధర పతనం అవ్వడం, ఈశాన్య రాష్ట్రాల్లో డిమాండ్ లేకపోవడంతో రోజుకు 40 నుంచి 50 లారీలకు మించి ఎగుమతి కావడం లేదు. ఇక్కడ సాగు చేసిన కొబ్బరి కాయలకు కేరళ, తమిళనాడు రాష్ట్రాల నుంచి పోటీ నెలకొంది. అక్కడ సాగు చేసిన కాయలు పరిమాణంలో పెద్దగా ఉంటున్నాయి. అక్కడి నుంచి ఈశాన్య రాష్ట్రాలకు రవాణా ఖర్చులు కూడా తక్కువగా ఉంటున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఫలితంగా ఆ ప్రాంతాలకే తొలి ప్రాధాన్యత లభిస్తోంది. అక్కడి మార్కెట్లో కాయల కొరత ఏర్పడితేనే ఇక్కడ డిమాండ్ పెరుగుతుంది. జిల్లాలో 1.15 లక్షల ఎకరాల్లో కొబ్బరి పంట సాగవుతోంది. 40 వేల మంది కొబ్బరి రైతులు ఉన్నారు. సుమారు 1.2 లక్షల మంది కూలీలు కొబ్బరి మీదే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అంబాజీపేట ప్రధాన కేంద్రంగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, తెలంగాణ, నాగ్‌పూర్ తదితర రాష్ట్రాలకు కొబ్బరికాయలు ఎగుమతి చేస్తున్నారు. కొబ్బరి ధర పెరగకపోతే తీవ్రంగా నష్టపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మెజార్టీ కష్టమేనా

తిరుపతి, ఏప్రిల్ 19, (న్యూస్ పల్స్) తిరుపతిలో వైసీపీ ఆశలు ఫలించేట్లు లేదు. మెజారిటీపై వైసీపీ నేతలు పెట్టుకున్న ఆశలు ఫలించేట్లు లేవు. దీనికి ప్రధాన కారణం తక్కువ శాతం పోలింగ్ నమోదు కావడమే. తిరుపతి ఉప ఎన్నికను ముఖ్యమంత్రి జగన్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దేశ వ్యాప్తంగా తిరుపతి మెజారిటీపై చర్చ జరగాలని జగన్ భావించారు. ఐదు లక్షల మెజారిటీ రావాలని జగన్ మంత్రులకు, పార్టీ నేతలకు ఆదేశాలు జారీ చేశారు. దాదాపు పదిహేను రోజుల పాటు మంత్రులు తమకు అప్పగించిన నియోజకవర్గాల్లోనే మకాం వేసి వైసీపీ అభ్యర్థి ప్రచారంలో పాల్గొన్నారు. గురుమూర్తి కూడా సరైన అభ్యర్థి కావడంతో తమకు ఐదు లక్షల మెజారిటీ ఖాయమని మంత్రులు భావించారు. ఒక్క తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం మినహా మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో అత్యధిక మెజారిటీ తెస్తామని భావించారు. ఈ మేరకు జగన్ కు నివేదికలు కూడా ఏడు నియోజకవర్గాల నుంచి అందాయి. అయితే జగన్ ఉత్సాహం మీద తిరుపతి ఉప ఎన్ని నీళ్లు చల్లిందనే చెప్పాలి. జగన్ ఆశించినట్లు ఐదు లక్షలు కాదు గదా గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ వస్తే చాలునన్న పరిస్థితి నెలకొంది. గత పార్లమెంటు ఎన్నికల్లో 79.76 శాతం పోలింగ్ నమోదయింది. ఆ ఎన్నికల్లో వైసీపీ అప్పటి అభ్యర్థి బల్లి దుర్గాప్రసాదరావుకు 2.50 లక్షల వరకూ మెజారిటీ వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా వీచిన జగన్ గాలి కూడా అప్పుడు పనిచేసింది. అప్పుడు తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఓట్లు 13.40 లక్షలు మాత్రమే. తాజాగా జరిగిన ఉప ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య పెరిగింది.

గతంలో కంటే నాలుగు లక్షల మంది కొత్త ఓటర్లు వచ్చారు. దీంతో తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 17 లక్షల మంది వరకూ ఓటర్లున్నారు. అయితే పోలింగ్ శాతం 63 మాత్రమే. అంటే దాదా? 10.10 లక్షల మంది మాత్రవే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుతం జరిగిన త్రిముఖ పోటీలో వైసీపీకి ఈ పోలింగ్ శాతంతో ఐదు లక్షల మెజారిటీ రావడం కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తం మీద కరోనా భయం కావచ్చు. ఉప ఎన్నికపై అనాసక్తి కావచ్చు తిరుపతి నియోజకవర్గంలో ఓటర్లు వైసీపీ టార్గెట్ ను దెబ్బతీశారనే చెప్పాలి.

# చినబాబు ఫ్యూచర్ ఏంటీ



గుంటూరు, ఏప్రిల్ 19, (న్యూస్ పల్స్)చంద్రబాబు పరిస్థితి ఇపుడు చాలా ఇబ్బందికరంగా ఉందని టాక్. ఒక వైపు పార్టీ మరో వైపు పుత్ర రత్నం. ఈ రెండింటినీ బ్యాలన్స్ చేయలేక చంద్రబాబు సతమతమవుతున్నారు అంటే సబబే అనాల్సిందేగా. సీనియర్ నేతలు తనను గౌరవించినట్లుగా లోకేష్ కి విలువ ఇవ్వాలంటే అది కుదిరే పని కాదు, మరో వైపు చూస్తే ఇంటి పోరు ఇంతింత కాదయా అన్నట్లుగా లోకేష్ ని పార్టీకి భావి వారసుడిగా ప్రకటించకపోతే సొంత ఇంటిలోనే గొడవలు జరిగిపోతాయి అన్నట్లుగా సీన్ ఉందిట. దాంతో ఇంట్లో వాళ్ళకు చెప్పలేక బయట పార్టీని సముదాయించలేక చంద్రబాబు పడుతున్న పాట్లు ఆయన టోటల్ పొలిటికల్ లైఫ్ లో ఎన్నడూ అనుభవించి ఉండరేమో అంటున్నారు. లోకేష్ కి మంత్రి పదవి ఇస్తే తన పదవికి ఎసరు వస్తుంది అన్నది విశేష రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియనిది కాదు, కానీ ఇంట్లో వారి వత్తిడి ఆయన మీద విపరీతంగా ఉండడం వల్లనే చినబాబుని మంత్రిగా చేశారు అన్న ప్రచారం అయితే అప్పట్లో వచ్చింది. ఆ తరువాత చంద్రబాబుకు అసలైన కష్టాలు కూడా మొదలయ్యాయి. నాటి నుంచే సీనియర్లు తోక జాడించడం మొదలుపెట్టారు. ఇక పార్టీలో కూడా చినబాబు అతి జోక్యం వల్ల పట్టు తప్పి కట్టు కూడా దాటింది. ఇవన్నీ కలగలసి 2019 ఎన్నికల్లో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ ఘోర ఓటమిని నెత్తికెత్తుకుంది. ఇదిలా ఉంటే తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికల ప్రచారాన్ని లోకేష్ సీరియస్ గానే తీసుకున్నాడు అంటున్నారు. ఆయన తండ్రి కంటే చాలా ముందుగానే తిరుపతికి వెళ్ళి మరీ ఎర్రటి ఎండలో రోడ్డు మీద పడి ప్రచారం నిర్వహించాడు. అయితే చంద్రబాబు తరువాత రావడం తనదైన శైలిలో ప్రచారం చేయడంతో లోకేష్ కొంత తేలిపోయాడు. ఇదిలా ఉంటే తిరుపతి ఉప ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్ధికి ఓట్లను పెంచడం, వైసీపీ మెజారిటీని తగ్గించడం ద్వారా తాను ధీటు అయిన నేతగా పార్టీలో ఎస్టాబ్లిష్ కావాలని లోకేష్ పెద్ద కలలే కన్నారుట. కానీ అనుకున్నది ఒకటైతే జరిగింది వేరొకటి అంటున్నారు. అచ్చెన్నాయుడు ఏకంగా తన పరువు తీసేలా వీడియోలో అన్న మాటలతో చినబాబు హర్ట్ అయ్యారని కూడా చెబుతున్నారు. దాంతో అచ్చెన్న అది ఫేక్ వీడియో అని ఎంత మొత్తుకుంటున్నా షాక్ వీడియోగానే లోకేష్ చూస్తున్నారు అంటున్నారు. తనను పార్టీలో ఉన్న విలువ మర్యాదా అచ్చెన్న మాటల ద్వారా తెలుసుకున్న మీదట లోకేష్ మండిపోతున్నారని అంటున్నారు. తిరుపతి ఉప ఎన్నికల ప్రచారంలో పూర్తిగా ఉండకుండానే ముందుగానే హైదరాబాద్ ఆయన చేరుకున్నారు అంటున్నారు. దీంతో లోకేష్ అలిగాడు అన్న ప్రచారం కూడా పార్టీలో పెద్ద ఎత్తున వ్యాపించింది. ఇక చంద్రబాబు ఈ విషయంలో అచ్చెన్నాయుడిని వివరణ అడగకుండా మౌనం వహించడం చినబాబుకు నచ్చలేదని కూడా అంటున్నారు. ఇదిలా ఉంటే సీనియర్ నేత అయిన అచ్చెన్నకు చెప్పలేక లోకేష్ ని సముదాయించలేక బాబు అతి పెద్ద ఇరకాటంలో పడ్డారని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. దీని మీద వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అయితే అదిరిపోయే పంచులే వేస్తున్నారు. చినబాబు అలిగి ముందే హైదరాబాద్ చెక్కేశాడని, అచ్చెన్న ఇక వేరే పార్టీలో చేరిపోవడానికి దారి చూసుకోవచ్చంటూ సాయిరెడ్డి వేస్తున్న సెటైర్లు టీడీపీలో మరింతగా మంట పుట్టిస్తున్నాయిట.

# పార్టీపై పట్టు సడులుతోందా...

విజయవాడ, ఏప్రిల్ 19, (న్యూస్ పల్స్) నిజం చంద్రబాబు పార్టీపై పట్టుకోల్పోతున్నట్లే కన్పిస్తుంది. గత రెండేళ్ల నుంచి నేతలతో పాటు క్యాడర్ కూడా సహకరించకపోవడమే ఇందుకు ఉదాహరణ. చంద్రబాబు నాయుడు అనుకోని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి అయ్యారు. పార్టీ పగ్గాలు చేపట్టారు. అయితే తన వ్యూహాలు సక్సెస్ అయిన వేళ ఆయనను నేతలు విశ్వసించారు. ఏమాత్రం వర్క్ అవుట్ కాకపోతే వెంటనే పార్టీలో ఇబ్బంది కర పరిస్థితులు ఏర్పడ్డాయి. చంద్రబాబు నాయుడు 2004 ఎన్నికల్లో ఓటమి తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజారాజ్యం పార్టీ రావడం, వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నేతృత్వం వహిస్తుండటంతో అప్పటి వరకూ వెన్నంటి ఉన్న నేతలు అనేక మంది పార్టీని వీడిపోయారు. మైసూరా రెడ్డి, సి.రామచంద్రయ్య, తమ్మినేని సీతారాం, దాడి వీరభద్రరావు, కళా వెంకట్రావు ఇలా ఆయన గట్టిగా నమ్ముకున్న నేతలు చంద్రబాబును మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయారు. ఇక 2019 ఎన్నికల ఫలితాల తర్వాత చంద్రబాబును సుజనా చౌదరి, సీఎం రమేష్, టీజీ వెంకటేష్ లాంటి వారు పార్టీకి రాజీనామా చేశారు. అయితే ఈ రాజీనామాలు చంద్రబాబుకు తెలిసే జరిగాయని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ కు తప్పుడు సంకేతాలు వెళ్లాయి. ఇక తర్వాత తోట త్రిమూర్తులు లాంటి వాళ్లు సయితం తమ దారి తాము చూసుకున్నారు. చంద్రబాబు ఒంటరిగా పోటీ చేసి విజయం సాధించలేరన్న నమ్మకం తెలుగుదేశం పార్టీ నేతల్లో ఉంది. అందుకే వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తే విజయం దక్కదని సీనియర్ నేతలు సయితం అంగీకరిస్తున్నారు. అందుకే మొహం చాటేస్తున్నారు.

# రైతన్నకు భరోసా సీయం జగన్..



పెనుమంట్ర,( ఏప్రిల్19) .:రైతులు,కౌలు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతాంగానికి భరోసాగా ముఖ్యమంత్రి జగనన్న ఉన్నారని అన్నారు. మండలంలో ఇందిరా క్రాంతి పథకం(ఐ.కే.పి) ఏపీఎం బాలకోటేశ్వరరావు, మండల వ్యవసాయశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పెనుమంట్ర మండలంలోని నాలుగు గ్రామాల్లో పెనుమంట్ర ఉప సర్పంచ్ శ్రీనివాసరాజు,నెలమూరు సర్పంచ్ వెంకటపతి రాజు,మార్టేరు సర్పంచ్ మట్టా కుమారిరాములు,రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించా రు.మల్లిపూడి రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని మల్లిపూడి సర్పంచ్ దొంగ మహాలక్ష్మి, ప్రారంభించి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతాంగాం నడ్డి విరువగా, దివంగత ముఖ్యమంత్రి, రైతు బాంధవుడు వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో వ్యవసా యాన్ని లాభసాటి చేసేందుకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ఆదుకున్న ఘనత వైఎస్ఆర్ ప్రభుత్వందే అని అన్నారు. ఏపీఎం బాలకోటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని రైతు కొనుగోలు కేంద్రాల ద్వారానే ఇవ్వాలని తద్వారా నష్టపోయే అవకాశం ఉండదని, రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు అందుతాయని తెలిపారు. ఏవో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సిడీపై విత్తనాలు ఎరువులు అందించడంతో పాటు రైతుకు కనీస మద్దతు ధర వచ్చేలా రైతు కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసి నేరుగా రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆచంట నియోజవర్గ బూత్ కన్వీనర్ కర్రీ వెంకట నారాయణరెడ్డి (వాసురెడ్డి) మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ సత్తి విష్ణుకుమార్ రెడ్డి, వైఎస్ఆర్ రాష్ట్ర కార్యదర్శి కర్రీ గౌరీ సుభాషిని, కర్రి అనురాధ,డిప్యూటీ తహసిల్దార్ పెద్దిరాజు,గుడిమెట్ల లక్ష్మణరెడ్డి,అల్లాడ కుమారస్వామి,వీఏఏ డి.జయలక్ష్మి,గంగాభవా ని,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిషత్ లెక్కలు తారుమారేనా

నెల్లూరు, ఏప్రిల్ 19, (న్యూస్ పల్స్) ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన టీడీపీ ఎన్నికల బహిష్కరణ అంశం.. చంద్రబాబు వేసిన ఎత్తుగడేనా ? తన పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోటీ నుంచి తప్పుకొంటోందని, ఎన్నికలను బహిష్కరిస్తోందని ఆయన చేసిన ప్రకటన వెనుక చాలా వ్యూహం దాగి ఉందా? అంటే.. ఔననే అంటున్నారుపరిశీలకులు. ప్రస్తుతం టీడీపీపై ప్రజల్లో సింపతీ పవనాలు అడు గంటాయి. నిజానికి చంద్రబాబు రాజకీయాల్లో నమ్ముకున్నది రెండే రెండు అంశాలు. ఒకటి సీనియర్లు, రెండు సింపతీ. సీనియర్లు ఎప్పుడో చేతులు ఎత్తేశారు. ఇదే 2019లో పార్టీని ఘోరంగా దెబ్బతినేలా చేసింది. జనాల్లో ఫేడవుట్ అయిపోయిన సీనియర్ల సలహాలనే నమ్ముకున్న చంద్రబాబు చివరకు తాను కూడా ఫేడవుట్ అవ్వాల్సిన పరిస్థితి. ఇక, సింపతీ కూడా అప్పట్లో వర్కవుట్ కాలేదు. నాకు అన్నీ ఉన్నాయ్. అయినా.. మీ కోసం రోడ్డు మీదకు వచ్చాను నేరస్తులతో (జగన్ పార్టీ) పోటీ చేస్తున్నాను. అంతా మీకోసం.. అన్నీ మీ కోసం“ అంటూ.. ఆయన చేసిన ప్రకటన కూడా వర్కువుట్ కాలేదు. అయినప్పటికీ.. ఇప్పటికీ ఆయన సింపతీనే నమ్ముకున్నారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లోనూ సింపతీనే నమ్మకున్నారు. ఇదీ వర్కవుట్ కాలేదు. అయితే.. ఈ సింపతీలోనే రెండో కోణాన్ని తెరమీదికి తెచ్చారు. అదే ఎన్నికల బహిష్కరణ. ఇప్పుడు నిజంగానే చంద్రబాబు చేసిన ప్రయత్నం.. మేధావి వర్గాల్లోనూ చర్చకు వచ్చింది. ఎందుకు ఆయన పోటీ నుంచి తప్పుకొన్నారు ? అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. దీంతో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు.. అధికార దుర్వినియోగం వంటివి మేధావి వర్గాల మధ్య చర్చ నడుస్తున్నాయి. ఇదే విషయం సోషల్ మీడియాలోనూ ప్రధానంగా చర్చకు వస్తోంది. గతంలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత కూడా ఎన్నికలను బహిష్కరించి ప్రజల్లోకి వెళ్లి సింపతీ పొందారు. ఇదే సూత్రాన్ని చంద్రబాబు ఎత్తుకున్నారు. దీంతో వచ్చే ఎన్నికల నాటికి పార్టీ పుంజుకుంటుందని.. ఆయన భావిస్తున్నారు. అదే సమయంలో పార్టీలో నైరాశ్యం ఏర్పడిన నేపథ్యంలో నేతలను దారిలోకి తెచ్చుకునేందుకు కూడా ఇది పనిచేస్తుందని ఆయన భావిస్తున్నారు. ఈ క్రమంలోనే బహిష్కరణ సింపతీని చంద్రబాబు ఎంచుకుని ఉంటారని అంటున్నారు. మరి ఇది వర్కవుట్ అయితే.. మంచిదే.. లేకపోతే.. మాత్రం మొదటికే మోసం వస్తుందని అంటున్నారు పరిశీలకులు. ఇప్పటికే పతనావస్థలో పార్టీని మరింత పాతాళంలోకి నెట్టేసినట్టే అవుతుంది.

# విశాఖలో మరో ఉప ఎన్నిక

విశాఖపట్టణం, ఏప్రిల్ 19, (న్యూస్ పల్స్) వైసీపీతో విశాఖ రాజకీయం ఆటలాడుతూనే ఉంది. దాదాపుగా వంద వరకూ ఉన్న వార్డుల్లో డెబ్బై నుంచి ఎనభై శాతం వైసీపీ పరం అవుతాయని గత ఏడాది అనుకున్నారు. కానీ సడెన్ గా ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ ఏడాది కాలంలో సీన్ మొత్తం మారిపోయింది. మొత్తానికి చావు తప్పి కన్ను లొట్టబోయిన చందంగా 98 వార్డులకు గానూ 58 సీట్లతో వైసీపీ మేయర్ సీటుని గెలుచుకుంది. ఇలా గెలుచుకుందో లేదో అలా ఒక కార్పోరేటర్ సీటుకు ఉప ఎన్నిక వచ్చిపడింది. ఇక వైసీపీకి చెందిన 61వ వార్డు కార్పోరేటర్ దాడి సూర్యకుమారి హఠాత్తుగా మరణించారు. ఆమె ప్రమాణం చేసి వచ్చిన రెండు రోజులకే ఈ లోకాన్ని వీడారు. ఇపుడు ఆ సీట్లో ఉప ఎన్నిక అనివార్యం అయింది.

# భాష్యం భవనాన్ని కూల్చివేయాలి...

## నిబంధనలకు విరుద్ధంగా భాష్యం....
## ధర్నా లు చేపట్టిన ఫలితం శూన్యం..
## కాసుల వేటలో విద్యాశాఖాధికారులు



ఎమ్మిగనూరు( విభారె విలేకరి) పట్టణంలోని భాష్యం పాఠశాల ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా మున్సిపల్ అనామతులు లేకుండా నడుపుతున్న భాష్యం పాఠశాల భవనాన్ని కూల్చివేయాలని ఐక్య విద్యార్థి సంఘాలు నాయకులు మహేంద్ర బాబు, ఉ సేన్, సురేంద్ర బాబు, ఖాజా, నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ చైర్మన్ డా"రఘు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భాష్యం కు ఉన్న బ్రాండ్ తో విద్యార్థులు తల్లిదండ్రులు కు ఫీజు ల పేరుతో బ్యాండ్ వాయిస్తున్నారు. ఫీజు ల దోపిడీ ని అరికట్టాలని చాలా సార్లు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది. ఎందుకంటే భాష్యం కు ఉన్న బ్రాండ్ ను పై స్థాయి విద్యశాఖ అధికారులకు కు నోట్ల కట్టలతో అధికారులను నోర్లు ముయిస్తున్నారన్నారు. అలాగే అ పాఠశాలలో విద్యార్థుల ఫీజు లేమో వేలల్లో.. మౌళిక వసతులేమో.. మూళన పడేశారు. విద్యార్థులకు క్రిడలుకు సరిపడా మైదానం కూడ లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై పాఠశాల యాజమాన్యంను ప్రశ్నిస్తే.. అనుమతి కోసం అధికారులకు నివేదిక పంపడం జరిగింది, త్వరలో వస్తుందని నిర్లక్ష్యం సమాధానం చెబుతున్నారు విద్యాశాఖాధికారులు.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయాల్సిన పాఠశాల ను.. విద్యాశాఖ అధికారులు మాటలు లెక్కచేయకుండా.. అంతా మా ఇష్టం.. ఆడిగేది ఏవరూ.. అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మున్సిపల్ అధికారులు ప్రత్యక కమిటీ వేసి విచారణ చేపించాలని లేనిపక్షం లో భాష్యం పాఠశాల ముందు నిరాహారదీక్షలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో విద్యార్థి సంఘాల నాయకులు సమీర్, నరసింహ రెడ్డి,సూర్యప్రకాష్, బజారి,అమీద్ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాణం చేయుటకు శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధికి రావాలని చంద్రబాబు కు పిలుపునిచ్చిన కాకాణి.




నెల్లూరు ( విభారె విలేకరి) నా సవాలును స్వీకరించి స్వీకరించి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రమాణం చేయుటకు రావాలని చంద్రబాబుకు ఎమ్మెల్యే కాకాని గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ ఎన్నికల ప్రచార సభలో "నాన్ ఫిషర్ మెన్ ప్యాకేజీ" కింద తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 43 కోట్లు విడుదల చేసినట్లు ఉత్తర్వులు ఇచ్చామని ప్రసారాలు చేయడం తగదని హెచ్చరించారు. ఇసుకలో గానీ, ధాన్యం కొనుగోళ్లలో గానీ, ఇతరత్రా వాటిలో గానీ, నేను అవినీతికి పాల్పడినట్లు ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు మాట్లాడిన మాటలకు కట్టుబడి "తిరుపతి వెంకటేశ్వర స్వామి పాదాల" చెంత చంద్రబాబు ప్రమాణం చేయాలని సవాలు విసిరారు. చంద్రబాబు దగ్గరకు వెళ్లి లిక్కర్ కేసులు మాఫీ చేయాలని కోరినట్టు, చంద్రబాబు ప్రమాణం చేయడానికి సిద్ధమా! అని అన్నారు.కరోనా కష్టకాలంలో 3 కోట్ల 50 లక్షల విలువైన బియ్యం, వంట నూనెతో పాటు ముస్లింల "పవిత్ర పండుగ రంజాన్" సందర్భంగా కరోనా నేపథ్యంలో ముస్లిం కుటుంబాలు పండుగ జరుపుకునేందుకు ఇబ్బంది పడకూడదని నా సొంత నిధులు వెచ్చించి, పండుగ సరుకులు పంపిణీ చేశామన్నారు.చంద్రబాబు లాంటి వెన్నుపోటుదారుడు, కుట్రదారుడు, దొంగ, అవినీతిపరుడు, అబద్ధాలకోరు కడుపున పుట్టిన లోకేష్ అంత స్థాయి నాకు లేదని ఎద్దేవా చేశారు.సోమిరెడ్డి నాపై ఆరోపణలు చేయడం కాదు తిరుపతి ఉప ఎన్నికలను "రెఫరెండం" గా స్వీకరించేందుకు సిద్ధమా!, స్వీకరించే దమ్ము, ధైర్యముందా!, అని నేను సవాళ్లు విసురుతుంటే, సమాధానం చెప్పలేక తోక ముడిచి పారిపోతున్నాడు అని విమర్శించారు. చంద్రబాబు నాయుడికి నీతి, నిజాయితీ, చీము, నెత్తురు, రోషం, పౌరుషం ఉంటే నా సవాలును స్వీకరించి, "వెంకటేశ్వర స్వామి" దగ్గర ప్రమాణం చ బయలుదేరి రావాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామానుజాచార్యులు తత్వవేత్త, సంఘ సంస్కర్త , యోగి, సామాజికవేత్త. నెల్లూరు జిల్లా రచయితల సంఘం.

నెల్లూరు . రామానుజాచార్యుల తత్త్వవేత్త. యోగి. సంఘ సంస్కర్త .సామాజికవేత్త అని నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాశ్ అన్నారు . రామానుజా చార్యుల జయంతి సందర్బంగా నెల్లూరు రంగనాథ స్వామి దేవాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీస్తు శకం (1017-1137) మధ్య జీవించిన రామానుజాచార్యులు ఆనాటి పరిస్థితుల్లో వివిధ మతాల మధ్య ఘర్షణలు జరుగుతున్న సమయంలో, ప్రతి మతం కూడా దేవుడి చేరుకునేందుకు ఒక దారి మాత్రమేనని, అన్ని మతాలు సమానమే అని తెలియచేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు .తిరుమల తిరుపతి దేవస్థానానికి నూతన సంస్కరణలు కల్పించడంతోపాటు సమాజంలో చైతన్యం కలిగించేందుకు శ్రీభాష్యం, గీతాభాష్యం వేదార్థ సంగ్రామం, నిత్య గ్రంథం లాంటి పుస్తకాలెన్నో రచించారని అన్నారు . ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ గురువులు సైతం వద్దన్నా తిరుమంత్రం (నారాయణ మంత్రం )పామరులకు బలహీనవర్గాలకు బోధించిన మహోన్నత సంస్కర్త అని అన్నారు .సామాజిక వేత్తలకు సంఘసంస్కర్తలకు కులము, మతము, ప్రాంతము, బాష ఉండవని వారి బోధనలు నాడూ- నేడూ ఏనాడైనా ఆచరణీయమని పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ఉన్న పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఒరువురు కిష్టయ్య, నెల్లూరు జిల్లా రచయితల సంఘం జాయింట్ సెక్రెటరీ డీటీ హరికృష్ణ ,జానా స్వామి తదితరులు పాల్గొన్నారు.



# 21న సీతారాముల కళ్యాణం రథోత్సవం

తుగ్గలి ( విభారె విలేకరి) ,: మండల కేంద్రమైన తుగ్గలి నందు ఏప్రిల్ 21వ తేదీ బుధవారం రోజున సీతారాముల కల్యాణోత్సవం మరియు రథోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు గ్రామ పెద్దలు తెలియజేశారు.శ్రీరామ నవమి రోజున ఉదయం 9 గంటలకు ప్రతాపరెడ్డి ఇంటి నుండి కలశ స్థాపనస్థాపన కార్యక్రమం,అనంతరం 11 గంటలకు నాగేంద్ర ఇంటి నుండి సీతారాముల తలంబ్రాలు తీసుకొని వచ్చి,తుగ్గలి నాగేంద్ర దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తూనట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు.అనంతరం సాయంకాలం మూడు గంటలకు విఆర్వో కిష్టారెడ్డి ఇంటి నుండి కుంభోత్సవం కార్యక్రమం అనంతరం అశేష జనవాహిని మధ్య సాయంకాలం 5 గంటలకు గ్రామ పెద్దల,గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో సీతారాముల రథోత్సవం నిర్వహిస్తున్నట్టు గ్రామ పెద్దలు తెలియజేశారు. భక్తుల కొరకు మధ్యాహ్నం భోజన వసతిని ఏర్పాటు చేసినట్టు గ్రామ పెద్దలు తెలియజేశారు.సీతారాముల కళ్యాణ మరియు రథోత్సవ వేడుకలలో ప్రజలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు తెలియజేశారు.



# కరోనా వ్యాధిపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలి .

## నెహ్రూ యువ కేంద్రం అధికారి మహేంద్ర రెడ్డి.

నెల్లూరు రోజు రోజుకీ కరోనా మహమ్మారి తీవ్రత పెరుగుతూ ఉన్నదని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ అల్లం ఉదయ్ శంకర్ పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నెల్లూరు జాకీర్ హుస్సేన్ నగర్ లోని ఎస్.వి.ఆర్. స్కూల్ నందు "కరోనా వ్యాధిపై అవగాహన సదస్సు" జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో గత నెల రోజుల్లో రెండు మూడు రోజులు మినహా మిగిలిన అన్ని రోజుల్లో కేసులు పెరుగుతూనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు వై.చంద్ర శేఖర్ రెడ్డి(జమ్మలమడుగు), స్కూలు కరెస్పాండెంట్ అందే శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ బి.రమేష్ బాబు, అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రామ్ చరణ్ కు రెండు నెలలు బ్రేక్ కావెలెను



ఏ వృత్తిలో అయినా ప్రెజర్ తో ఎక్కువ కాలం పనిచేయలేదు. అలాగే కంటిన్యూ వర్క్ షెడ్యూల్స్ కూడా విసుగెత్తిస్తాయి. రెస్ట్ తీసుకోవాలనిపిస్తుంది. ముఖ్యంగా సినీ పరిశ్రమలో ఒత్తిడి బాగా ఉంటుంది. ఆ ఒత్తిడి వెళ్లి తాము చేస్తున్న ప్రాజెక్టులపై పడకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంటుంది. కానీ కమిటైన ప్రాజెక్టులు రకరకాల కారణాలతో లేటైతే అనుకున్న గ్యాప్ దొరకదు. రిలాక్సేషన్ ఉండదు. ఇప్పుడు రామ్ చరణ్ పరిస్దితి అలాగే ఉంది. ఓ ప్రక్కన రాజమౌళితో ఆర్ ఆర్ ఆర్ కంటిన్యూ షెడ్యూల్స్ లో పాల్గొన్నారు. ఆ తర్వాత ఆచార్యలో చేస్తున్నారు.ఈ రెంటికి మధ్య గ్యాప్ ఉండేలా ప్లాన్ చేసుకుంటే కరోనా వచ్చి ఆ ప్లానింగ్ పాడు చేసింది. దాంతో ఇప్పుడు చరణ్ మినిమం రెండు నెలలు గ్యాప్ తీసుకుని పూర్తిగా రిలాక్స్ అయ్యాకే తర్వాత ప్రాజెక్టులోకి దూకుదామని చెప్తున్నారట. శంకర్ తో కమిటైన సినిమా ఆగస్ట్ నుంచి ప్రారంభించాలనుకుంటున్నారు. ఈలోగా కరోనా లేని దేశానికి భార్య ఉపాసనతో వెళ్లి గడపాలనుకుంటున్నారట. ఈ విషయాన్ని శంకర్ కు చెప్పి షెడ్యూల్ ప్లాన్ చేసుకోమన్నారట.తన కెరీర్ లో ఎన్నో హిట్ సినిమాలను రూపొందించిన శంకర్ ఇప్పటివరకు ఒక్క తెలుగు హీరోతో కూడా మూవీ తీయలేదు. దాంతో శంకర్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్?తో కలిసి ఓ సినిమా తీయబోతున్నట్లుగా ప్రకటించటంతో క్రేజ్ క్రియేట్ అయ్యింది. ఇక వీరిద్దరి కాంబోలో రాబోతున్న సినిమాను నిర్మాత దిల్ రాజు నిర్మించనున్నారు.అయితే శంకర్ ప్రస్తుతం కమల్ హాసన్ ప్రధాన పాత్రలో ప్లాన్ చేసిన భారతీయుడు 2 సినిమా చేయాలా వద్దా అనే డైలమాలో ఉన్నాడు. ఈ మూవీ విషయం తేలిన తర్వాత చరణ్ శంకర్ కాంబో సెట్స్ పైకి వెళ్ళే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ సినిమాకు యంగ్ మ్యూజిక్ డైరెక్టర్? అనిరుధ్ రవిచంద్రన్?ను సెలక్ట్ చేయనున్నట్లు సమాచారం. మిగతా టెక్నీషియన్స్ కూడా ఇండస్ట్రీలో టాప్ లో ఉన్నవాళ్లనే శంకర్ ఎప్పటిలాగే ఎంచుకుంటున్నారు.

# కార్తికేయను లైన్లో పెట్టేసిన మారుతి?



మారుతి సినిమాలకి మంచి క్రేజ్ ఉంది. కెరియర్ మొదట్లో యూత్ ను మాత్రమే దృష్టిలో పెట్టుకుని సినిమాలు చేస్తూ వచ్చిన ఆయన ఆ తరువాత ఫ్యామిలీ ఆడియన్స్ ను కూడా మెప్పిస్తూ వాళ్లను కూడా థియేటర్స్ కి రప్పిస్తున్నాడు. యాక్షన్ కి .. ఎమోషన్ కి కామెడీని తోడుగా చేసి కథను నడిపించడం ఆయనకి బాగా తెలుసు. 'మహానుభావుడు' తరువాత ఆయనకి ఇంతవరకూ సరైన హిట్ పడలేదు. ప్రస్తుతం ఆయన గోపీచంద్ హీరోగా 'పక్కా కమర్షియల్' సినిమా చేస్తున్నాడు. రాశి ఖన్నా కథానాయికగా అలరించనుంది.వెంకటేశ్ వంటి సీనియర్ స్టార్ హీరోతో 'బాబు బంగారం' చేసిన మారుతి ఆ తరువాత శర్వానంద్ .. నాగచైతన్య .. సాయితేజ్ వంటి యంగ్ హీరోలతో వరుస సినిమాలు చేస్తూ వచ్చాడు. మళ్లీ గోపీచంద్ వంటి సీనియర్ స్టార్ హీరోతో సెట్స్ పైకి వెళ్లాడు. ఆ తరువాత ప్రాజెక్టును ఆయన ఏ హీరోతో చేయనున్నాడనే ఆసక్తి అభిమానుల్లో ఉంది. ఈ సారి కూడా ఆయన ఓ యంగ్ హీరోనే ఎంచుకున్నట్టుగా ఒక వార్త వినిపిస్తోంది. ఆ హీరో ఎవరో కాదు .. 'కార్తికేయ'. మారుతి తరువాత సినిమా హీరోగా ఇప్పుడు కార్తికేయ పేరునే ఎక్కువగా వినిపిస్తోంది.ప్రస్తుతం కార్తికేయ శ్రీ సరిపల్లి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. ఇటీవల ఈ సినిమాకి సంబంధించిన వివరాలతో ఒక వీడియో వదిలారు.

# అసలు మీ స్ట్రాటెజీ ఏంటి

## అలా ఐతే షమీతో ఓపెనింగ్ చేయించండి!



ముంబై: పంజాబ్ కింగ్స్ సారథి కేఎల్ రాహుల్ కెప్టెన్సీ తీరుపై టీమిండియా మాజీ పేసర్ ఆశిష్ నెహ్రా పెదవి విరిచాడు. సమర్థులైన బౌలర్లు అందుబాటులో ఉన్నా వారి సేవలను సరిగ్గా వినియోగించుకోలేకపోయాడని అభిప్రాయపడ్డాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇటువంటి తప్పిదాలే పంజాబ్ కింగ్స్ కొంపముంచాయని, ఇప్పటికైనా కెప్టెన్, కోచ్ కలిసి మెరుగైన ప్రణాళికలు రూపొందించాలని హితవు పలికాడు. కాగా ఆదివారం నాటి మ్యాచ్‌లో ఢిల్లీ, పంజాబ్‌పై ఆరు వికెట్ల తేడాతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఓపెనర్ శిఖర్ ధావన్ ఆకాశమే హద్దుగా(49 బంతుల్లో 92; 13 ఫోర్లు, 2 సిక్సలు) చెలరేగి ఆడటంతో రాహుల్ సేన తలవంచకతప్పలేదు. ఈ నేపథ్యంలో ఆశిష్ నెహ్రా క్రిక్‌బజ్‌తో మాట్లాడుతూ.. "కొన్నిసార్లు ఎంత బాగా బౌల్ చేసినా, మెరుగ్గా బ్యాటింగ్ చేసినా, అద్భుతంగా ఫీల్డింగ్ చేసినా ఫలితాలు మనకు అనుకూలంగా రావు. కొన్నిసార్లు గెలుస్తాం. కొన్నిసార్లు ఓడిపోతాం. ఆటలో ఇవన్నీ సహజం. కానీ, పరిస్థితులు మన చేతుల్లోనే ఉన్నప్పుడు కూడా, ఆ అవకాశాన్ని వినియోగించుకోలేకపోతే ఇలాగే చేదు అనుభవాలు ఎదురవుతాయి. కోట్లకు కోట్లు పెట్టి కొనుక్కున్న విదేశీ ఆటగాళు ఉన్నారు. తొలి ఓవర్లలో వారికి బౌలింగ్ చేసే చాన్స్ ఎందుకు ఇవ్వలేదు. నిజానికి, 10 ఓవర్ల తర్వాత రంగంలోకి దిగిన మెరెడిత్, తన తొలి ఓవర్‌లోనే స్టీవ్ స్మిత్ వికెట్ తీశాడు. షమీ కూడా వేసిన నాలుగు ఓవర్లలోనూ విభిన్నమైన స్పెల్స్‌తో ఆకట్టుకున్నాడు. కానీ మీరు అర్ష్‌దీప్‌నకు ప్రాధాన్యం ఇచ్చారు. అసలు, మీరు ఫ్రంట్‌ఎండ్ నుంచి గేమ్‌ను కంట్రోల్ చేస్తున్నారా లేదా బ్యాక్‌ఎండ్ నుంచా" అంటూ రాహుల్ కెప్టెన్సీపై అసహనం వ్యక్తం చేశాడు. "ఒకవేళ మీ వ్యూహం అదే అయితే, ఇకపై కేఎల్ రాహుల్ ఓపెనర్‌గా రాకూడదు. అతడి స్థానంలో జలజ్ సక్సేనా, షమీ లేదంటే షారుఖ్‌లతో ఓపెనింగ్ చేయించాలి" అని నెహ్రా వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. కెప్టెన్ రాహుల్, కోచ్ అనిల్ కుంబ్లేతో కలిసి కూర్చుని చర్చించాలని, తదుపరి మ్యాచ్‌లోనైనా ఇలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించాడు.

## 'రసెల్‌పై ఓ లుక్కేయండి.. ఇలా అయితే మీకే కష్టం'

చెన్నై: రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ స్టార్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రసెల్(31; 20 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఆ జట్ట తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచినా కీలక ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. గతంలో రసెల్ క్రీజ్‌లో ఉన్నాడనే ధైర్యంగా ఉండే కేకేఆర్.. ఇప్పుడు అతని ఆటపై పూర్తి నమ్మకం ఉంచలేకపోతోంది. నిన్నటి మ్యాచ్‌లో 19 ఓవర్‌లో కేవలం ఒక్క పరుగే తీశాడు అది కూడా చివరి బంతికి సింగిల్ తీసి అతనే స్ట్రైకింగ్ ఉంచుకున్నాడు. డబుల్స్ తీసే అవకాశం ఉన్నా రసెల్ కనీసం ప్రయత్నించకపోవడాన్ని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ తప్పుబట్టాడు. ప్రస్తుతం రసెల్ శారీరక సమస్యతో బాధపడుతున్నట్లు కనిపిస్తున్నాడని, ఎంతో విలువైన ఆటగాడు జట్టుకు అవసరమైన ఇన్నింగ్స్ ఆడకపోతే ఆ ప్రభావం చివర్లో కనిపిస్తుందని వాన్ చురకలంటించాడు. 'రసెల్ పూర్తి ఫిట్‌నెస్‌తో లేడని విషయం క్లియర్‌గా తెలుస్తుంది. అతని ఫిట్‌నెస్ లెవెల్స్ చాలా కిందిస్థాయిలో ఉన్నాయి. ఫీల్డింగ్ చేసేటప్పుడు వంగడానికి చాలా ఇబ్బంది పడుతున్నాడు. బాల్ అతని దగ్గరకు వచ్చినప్పుడు ఫీట్‌ను ఉపయోగిస్తున్నాడు. అదే సమయంలో డబుల్స్ తీసే ప్రయత్నం కూడా చేయడం లేదు. ఆండ్రీ రసెల్ వంటి సూపర్ స్టార్ ఇలా అన్‌ఫిట్‌గా ఉండటం ఆ జట్టుకు సరికొత్త తలనొప్పే. ఇలా అయితే కెప్టెన్ మోర్గాన్, కోచ్ బ్రెండన్ మెకల్లమ్‌లకు జట్టును ముందుకు తీసుకెళ్లడం కష్టంగా మారడం ఖాయం' అని వాన్ అభిప్రాయపడ్డాడు. ఆరంభంలో శిఖర్ ధవన్(92) మెరుపులకు, ఆఖర్లో స్టోయినిస్(13 బంతుల్లో 27 నాటౌట్; 3 ఫోర్లు, సిక్స్) సుడిగాలి ఇన్నింగ్స్ తోడవ్వడంతో మరో 10 బంతులు మిగిలుండగానే ఢిల్లీ జట్టు సునాయాస విజయాన్ని సాధించింది. పంజాబ్ నిర్దేశించిన 196 పరుగుల భారీ లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ 18.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190